అప్రిషియేషన్ అవార్డు అందుకున్న డా.లక్ష్మి ప్రవళిక



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రముఖ పాథాలజిస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ లక్ష్మి ప్రవళికకు 2023-24 సంవత్సరానికి గాను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్స్ అప్రిషియేషన్ అవార్డు ఫర్ జూనియర్ డాక్టర్స్ నెట్ వర్క్ (జేడీ ఎన్) హైదరాబాద్‌లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ చాప్టర్ ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్.ద్వారకానాథ్ రెడ్డి, డాక్టర్. కిషన్ పొరండ్ల, ఐఎంఏ ఈస్ట్ బ్రాంచ్ ప్రెసిడెంట్ డాక్టర్. రఘుపతిరెడ్డి (విజయా హాస్పిటల్స్), సెక్రటరీ డాక్టర్ నాగమోహన్, (సర్జన్), డాక్టర్ వీఎస్ఎస్ రాజు , ఆర్‌కే. హాస్పిటల్, స్టేట్ సెక్రటరీ ఎలెక్ట్ డాక్టర్ వి.అశోక్ (శ్రేయాస్ హాస్పిటల్స్) డాక్టర్. జగదీష్ (సూర్య హాస్పిటల్) తదితరులు అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హైదరాబాద్
ఆదివారం | నవంబర్ 03, 2024 | www.navatelangana.com

హజ్రత్ సయ్యద్ వలీవుల్లా సాహబ్ దర్గాలో ప్రార్థనలు

నవతెలంగాణ-ముషీరాబాద్

హజ్రత్ సయ్యద్ వలీవుల్లా సాహబ్ దర్గాలో 11వ షరీఫ్, ఉర్సు సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ వాహెద్ అలీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రార్థనలకు దర్గా సభ్యులు సయ్యద్ సుభానీ, యూసుఫ్, చోటూ, సయ్యద్ ఎజాజ్ హుస్సేన్, షేక్ పాషా తదితరులు పాల్గొని ప్రార్థనలు చేశారు.



- గత నెల అక్టోబర్ 31కల్లా రూ.49కోట్ల వసూలు
- పథకాన్ని సద్వినియోగం చేసుకున్న 70,335 మంది వినియోగదారులు
- వినియోగదారుల డిమాండ్ మేరకు ఈ నెల 30 వరకు పొడిగింపు

ఓటీఎస్ గడువు పెంపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటీఎస్-2024 గడువును ప్రభుత్వం పొడిగించింది. పథకం గడువును పెంచాలని వినియోగదారుల నుంచి డిమాండ్ రావడంతో జలమండలి ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ లేఖకు స్పందించిన ప్రభుత్వం పథకం గడువును పెంచుతూ ఆదేశాలు జారీ చేశారు. జలమండలిలో ఓటీఎస్-2024 పథకం ద్వారా అక్టోబర్ 31 వరకు రూ. 9 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ సమయంలో దాదాపు 70,335 మంది వినియోగదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు..

హైదరాబాద్ నగరంలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన నల్లా కనెక్షన్ బిల్లులను వసూలు చేసేందుకు ఈ పథకం ప్రవేశపెట్టారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న నల్లా బిల్లుల్ని, ఎలాంటి ఆలస్య రుసుం, వడ్డీ లేకుండా చెల్లించే అవకాశాన్ని కల్పించింది. మొదటగా ఈ పథకాన్ని అక్టోబర్ 1 నుంచి 31 వరకు ప్రకటించి అమలు చేశారు. అయితే ఇదే నెలలో దసరా, దీపావళి పండగలు రావడంతో వినియోగదారులపై ఆర్థిక భారం పడింది. మరి కొందరు సొంతూళ్లకు వెళ్లారు. అలాంటి వారు ఈ పథకాన్ని వినియోగించుకోలేకపోయారు. దీంతో మరో అవకాశం ఇవ్వాలని వినియోగ దారులు అధికారుల్ని కోరారు. ఇందులోభాగంగా జలమండలి ప్రభుత్వానికి లేఖ రాసింది. అందుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం పథకం గడువును నవంబర్ 30 వరకు పొడిగించింది.

వడ్డీ మాఫీ పరిధి

నల్లా బిల్లుల బకాయిలపై వడ్డీ మాఫీ కోసం అధికారులకు స్థాయిని బట్టి అమౌంట్ పరిధిని నిర్ణయించారు. దీని ప్రకారం.. మేనేజర్ స్థాయిలో రూ.2000 వరకు, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.2001 నుంచి రూ.10,000 వరకు, జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.10,001 నుంచి రూ.1,00,000 వరకు, చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.1,00,001 నుంచి అంతకంటే ఎక్కువ బిల్లు మాఫీ చేసే అధికారం ఉంది.



బిల్లులు చెల్లించే విధానం

జలమండలి కార్యాలయాలు, ఆన్ లైన్ విధానంలో మీ-సేవ, ఏపీ ఆన్ లైన్ కేంద్రాలు, ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్, బీపీపీఎస్, జలమండలి అధికారిక వెబ్ సైట్, లైన్ మెన్ల ద్వారా చెల్లించవచ్చు. జలమండలి అందించిన క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా వినియోగదారులు తమ బకాయిలు, చెల్లించే మొత్తం, రాయితీ తదితర వివరాలు తెలుసుకోవచ్చు. ఓటీఎస్ పథకంపై ఏవైనా సందేహాలుంటే జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313కు ఫోన్ చేసి వాటిని నివృతి చేసుకోవాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి కోరారు.

నిబంధనలు

- గతంలో ఓటీఎస్ పథకాన్ని వినియోగించుకోని వారు., ఒకేసారి బిల్లు చెల్లిస్తే.. ఆలస్య రుసుం, వడ్డీ మాఫీ అవుతాయి.
- గతంలో ఓటీఎస్ పథకం ద్వారా ప్రయోజనం పొందిన వినియోగదారులకు 50 శాతం వరకు బిల్లు మాఫీ అవుతుంది.
- ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వినియోగదారులు.. భవిష్యత్తులో 24 నెలల పాటు తప్పనిసరిగా క్రమంగా బిల్లులు చెల్లిస్తామని హామీ పత్రం ఇవ్వాలి. అంతేకాకుండా బిల్లు చెల్లింపుల విషయంలో వారు విఫలమైతే, ఈ పథకం కింద వారు పొందిన ప్రయోజనాన్ని రద్దు చేస్తారు.
- తమ నల్లా కనెక్షన్.. డిస్ కనెక్షన్ స్థితిలో ఉన్న వినియోగదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలనుకుంటే.. ఇప్పటి దాకా పెండింగ్ లో ఉన్న బిల్లు చెల్లించాల్సి ఉంటుంది.

గత నెల వరకు...

- అర్హత కలిగిన క్యాన్ నంబర్లు - 711030
- చెల్లించాల్సిన మొత్తం - రూ.1792 కోట్లు
- రిబేట్ మొత్తం - రూ.1230 కోట్లు
- అక్టోబర్ 31 నాటికి వినియోగించుకున్న వారి సంఖ్య 70335 మంది
- వీళ్లు చెల్లించిన మొత్తం - రూ.49 కోట్లు

సదర్ ఉత్సవాలు యాదవుల సంస్కృతికి ప్రతిబింబాలు



- ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్ అలీ

నవతెలంగాణ-ధూల్‌పేట్

సదర్ ఉత్సవాలు యాదవుల సంస్కృతికి ప్రతిబింబాలని చార్మినార్ శాసన సభ్యులు మీర్ జుల్ఫీకర్ అలీ అన్నారు. శనివారం శాలిబండ వద్ద యాదవ సోదరులు ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సదర్ ఉత్సవాలు యాదవుల ఐక్యతను చాటుతాయని ఆయన కొనియాడారు. సాంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ తెలంగాణ బీసీ సెల్ ఇన్‌చార్జి దీపేష్ వర్మ, వ్యాపారి శివానంద్ యాదవ్, మజ్లిస్ నాయకులు రాజేశ్వర వర్మలతో పాటు యాదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హర్యానా ప్రభుత్వాన్ని చూసి కాంగ్రెస్ ప్రభుత్వం నేర్చుకోవాలి



- ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే
- ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ

నవతెలంగాణ-ముషీరాబాద్

ఎస్సీ వర్గీకరణపై హర్యానా ప్రభుత్వాన్ని చూసి కాంగ్రెస్ ప్రభుత్వం నేర్చుకోవాలని, ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమేనని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ అన్నారు. శనివారం ముషీరాబాద్ ఇన్‌చార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన ముషీరాబాద్ భారత్ సేవా సమాజ్ కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ధర్మయుద్ధ సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద నరేష్ మాదిగ మాట్లాడుతూ హర్యానా ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ ఎస్సీ వర్గీకరణను అమలు చేసి ఆచరణలో నిబద్ధతను చాటుకొని ప్రజా నాయకుడిగా మిగిలిపోయాడు. కాంగ్రెస్ ప్రభుత్వం హర్యానా ప్రభుత్వాన్ని చూసి నేర్చుకోవాలని వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి అందుకు విరుద్ధంగా 11062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేయడం చేశారన్నారు. మరో రెండు నెలల్లో ఎస్సీ వర్గీకరణ లేకుండానే గ్రూప్ -1,2,3,4 వైద్య ఆరోగ్య శాఖలోని పోస్టులను భర్తీ చేయడానికి రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారన్నారు. మాలలకు తొత్తుగా మారిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకురావాలన్నారు. ఈ నెల 6న ఖైరతాబాద్ మాద్రన్ ఫంక్షన్ హాల్‌లో హైదరాబాద్ జిల్లా మాదిగల ధర్మ యుద్ధ మహాసభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రోషన్ వినయ్ అమ్ముగూడెం దశరధ్, చిలక ఎల్లయ్య మాదిగ, కలవల కుమారస్వామి మాదిగ, కత్తి ప్రవీణ్ మాదిగ, గంగాధరి మహేష్ మాదిగ, మీసాల శంకర్ మాదిగ, నర్సింగరావు మాదిగ, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ అనిల్ కుమార్‌ను విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదు

- కాంగ్రెస్ టీపీసీసీ రాష్ట్ర కార్మిక శాఖ కార్యదర్శి రవీంద్రనాథ్ నాయుడు

నవతెలంగాణ-ముషీరాబాద్



కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో నిస్వార్థంగా పనిచేసిన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్మిక శాఖ కార్యదర్శి రవీంద్రనాథ్ నాయుడు అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ లబ్ది కోసమే బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేస్తూ ప్రజా సమస్యలపై పోరాడిన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ఏమాత్రం లేదన్నారు. జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీ కేసును గృహప్రవేశ పార్టీ అని మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే గృహప్రవేశం పార్టీలో మద్యం బాటిల్, క్యాసినో కాయిన్స్ ఉంటాయా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావులదే నడిచింది తప్ప ఇతర మంత్రులు ఎమ్మెల్యేలను పట్టించుకోకుండా ఏకపక్ష పాలన చేశారని ఆరోపించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మూసీ నది ప్రక్షాళన వల్ల పేద ప్రజల జీవితాలు మారుతాయని, మూసీ బాధితులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా తమ అహంకారాన్ని విడిచి ప్రతిపక్ష పాత్రను పోషించి బాధ్యతతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డిహెచ్ ఉమేష్, సి రఘునందన్ రావు, నాయకులు శ్రీ సత్యనారాయణ, పి.సత్యనారాయణ, జానకి, శ్రీనివాస్, వహీద్, హుస్సేన్, నరేందర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్ లో అభివృద్ధి పనుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అధికారులకు సూచించారు. డివిజన్ లోని కృపారావు లైన్ నుండి గౌతమి స్కూల్ మీదగా ఏర్పాటు చేసిన నూతన సేవరేజీ పైప్ లైన్ పనులను వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కార్తీక్ ఒడ్డి, మేనేజర్ శ్రీధర్‌తో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చివరిదశలో ఉన్న పనులను కూడా త్వరగతిన పూర్తి చేయాలని, పైప్‌లైన్ ఏర్పాటులో చేసిన తవ్వకాలను సరైన విధంగా పూడ్చలేదని, పాదచారులు నడవలేకపోతున్నారని స్థానికుల ద్వారా ఫిర్యాదు అందిందని, రోడ్డు ప్యాచ్ వర్క్స్ కూడా త్వరగతిన పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా చూడాలని అధికారులకు సూచించారు. పండుగల నేపథ్యంలో పనులకు కాస్త అంతరాయం కలిగిందని పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, ఓటీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, సంపత్ యాదవ్ స్థానికులు వజేశ్వర్, కృష్ణ నేత, పెంటయ్య, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు కంప్యూటర్ శిక్షణలో నైపుణ్యం పెంచుకోవాలి

- కార్పొరేటర్ రచన శ్రీ

నవతెలంగాణ-ముషీరాబాద్



విద్యార్థుల కంప్యూటర్ శిక్షణ నైపుణ్యం పెంచుకోవాలని కవాడిగూడ కార్పొరేటర్ రచన శ్రీ అన్నారు. కవాడిగూడ డివిజన్ లోని భారత్ స్కౌట్ అండ్ గైడ్ పాఠశాలలో ఆప్నా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సర్వ్ నీడీ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మూడు కంప్యూటర్ పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రచన శ్రీ హాజరై మాట్లాడు తూ స్వచ్ఛంద సంస్థలు పేద విద్యార్థి, విద్యార్థులు కంప్యూటర్‌పై నైపుణ్యత పెంచుకోవాలని ఉద్దేశంతో సర్వ్ నిడి స్వచ్ఛంద సంస్థ ఈ పాఠశాలకు అందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధతో చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని తాము సంపాదించిన దానిలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయాలన్నారు. సర్వ్ నిడి వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ మా సంస్థ ప్రతి రోజు 2000 మందికి అన్నదానం చేయడమే కాకుండా ఉచిత దహన సంస్కారాలు, మానసిక రోగులకు సహాయం అందించడం ప్రభుత్వ పాఠశాలలకు నోటు పుస్తకాలు, పాఠశాలకు సామగ్రి అందించడం అనాథలైన పిల్లలకు వసతి కలిపించ డంతో పాటు ఉచితంగా చదువు, విపత్తు సమయంలో పేద వారికి ఆదుకోవడం వృద్ధులకు సహాయం అందించడం మూగ జీవాలను ఆహారం అందించడం వంటి కార్యక్రమాలు వివిధ దాతల సహాయంతో చేస్తున్నామన్నారు. చిన్న తనం నుండి ఇతరులకు సహాయం అందించడం నేర్చుకోవాలని సూచించారు. అప్స సంస్థ కార్యకర్త బొట్టు రమేష్ మాట్లాడుతూ బాల్య దశ నుండి సేవా కార్యక్రమాలు పాలు పంచుకోవాలని ప్రతీ ఒక్కరూ మంచిగా చదువుకొని ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలని సేవగుణం అలమర్చుకోవాలన్నారు.

విద్యతో వికాసం, విజ్ఞానం లభిస్తుందని ఆశించిన వ్యక్తి వట్టికోట

- జయంతి ఉత్సవాలలో ఆచార్య బాల భాస్కర్

నవతెలంగాణ-ధూల్‌పేట్



విద్యతో వికాసం, విజ్ఞానం లభిస్తుందని ఆశించి, అనుసరించిన వ్యక్తి వట్టి కోట అల్వార్ స్వామి అని సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బాల భాస్కర్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ప్రభుత్వ సిటీ కళాశాల గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చిత్రపటానికి నివాలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజం కాలంలో ప్రజలను విజ్ఞానవంతులం చేసేందుకు బుట్టలలో పుస్తకాలు పెట్టుకొని ప్రజలకు అందించే వారన్నారు. వారు చదివిన తర్వాత మళ్లీ తీసుకొని కొత్త పుస్తకాలను ఇచ్చేవారని ఇలా తెలంగాణ వ్యాప్తంగా అనేక గ్రామాలు తిరుగుతూ విజ్ఞానాన్ని విద్యను అందించే ప్రయత్నం చేశారన్నారు. విద్యతో వికాసం విజ్ఞానం లభిస్తుందని ఆశించి దేశోద్ధారక గ్రంథ మాల ద్వారా పుస్తకాలను ప్రచురించారన్నారు. బహుముఖ ప్రజ్ఞ కలిగిన వట్టికోట అల్వార్ స్వామి గ్రంథాలయ ఉద్యమ నేతగా, తెలుగు కథకుడిగా, రచయితగా, ఆంధ్ర ఉద్యమ నాయకుడిగా, కమ్యూనిస్టు నాయకుడిగా కార్మిక ఉద్యమ నాయకుడిగా సేవలు అందించారని గుర్తుచేశారు. వారి ఆశయాలను విద్యార్థులు అనుసరించాలని ప్రసంగించారు. విప్లవ దత్ శుక్ల మాట్లాడుతూ.. వట్టి కోట తెలంగాణ మట్టి కోటని ప్రసంగించారు. సీనియర్ అధ్యాపకులు కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. అల్లవరం రచించిన గంగు, జైలు లోపల, ప్రజల మనిషి నవలల ఉద్దేశించి దాశరథి కి వట్టి కోట అల్వారా స్వామికి ఉన్న అనుబంధాన్ని దేశోద్ధారక గ్రంథమాల ద్వారా చేసిన సేవలను కొనియాడారు. నిర్వాహకులుగా డాక్టర్ రవికుమార్ గ్రంథ పాలకులు వ్యవహరించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుజాత, నీరజ, కృష్ణవేణి, లక్ష్మణ్, శంకర్ నాయక్, రాజేంద్ర కుమార్, ధావన్, కమల సుధారాణి, నరసింహమూర్తి, శ్రీనివాస్ తదితర అధ్యాపకులు, అసిస్టెంట్ గ్రంథ పాలకురాలు తభుసం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్టీటౌన్ ఎయిర్ హారన్లపై స్పెషల్ డ్రైవ్..

- అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రవి కుమార్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫోర్ వీలర్ వాహనాలకు అత్యవసర సమయాల్లో ఉపయోగించే మల్టీటోన్ హారన్, ఎయిర్ హారన్, సైరన్లను దుర్వినియోగం చేస్తూ వ్యక్తిగత వాహనాలకు ఉపయోగిస్తూ శబ్ద కాలుష్యం సృష్టిస్తున్న వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రవి కుమార్ అన్నారు. శనివారం అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో 14 ఫోర్ వీలర్ వాహనాల మల్టీ టౌన్ హారన్‌లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఆ వాహనాలకు చాలాన్ విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డుమీద వెళ్తున్నప్పుడు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా మల్టీ టౌన్ హారన్ వినియోగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈవిధంగా సైరన్‌ను మల్టీ టౌన్ ఎయిర్ హారన్ వాహనాలకు ఉపయోగిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. పాదాచారులు నడిచే విధంగా ఫుట్ పాత్ మీద ఎలాంటి వస్తువులు గాని, వ్యాపారాలకు వినియోగించవద్దని సూచించారు. అలా వినియోగించే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ డివిజన్‌లోని గంగపుత్ర కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాన రహదారులు గుంతలు గుంతలుగా మారి అధ్వానంగా తయారయ్యాయి. ఈ రోడ్లపై ప్రయాణాలు చేస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలమయమైన రోడ్లపై ప్రయాణం చేస్తుంటే ప్రమాదాలకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేయించాలని స్థానిక నాయకులు పూస గోరఖ్నాథ్ కోరారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | నవంబర్ 03, 2024 | www.navatelangana.com

చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి

- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

చెడుపై మంచి విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ నిలుస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి, జాయింట్ కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ అన్నారు. శనివారం నగరంలో సదర్ ఉత్సవాల్లో భాగంగా మొదటిసారి నరకాసుర వధ నిర్వహించి, సదర్ ఉత్సవాల ను ఘనంగా జరుపుకున్నారు. గొంటి విక్రమ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, సినీ నటి కరాటే కళ్యాణి, నటుడు శ్రీకరణ్, చికోటి ప్రవీణ్, కమిటీ సభ్యులు ముచ్చర సత్యనారాయణ యాదవ్, ఆయిలయ్య యాదవ్, కుందేళ్ళ అర్జున్ యాదవ్, మారమోని శ్రీశైలం యాదవ్, రాహుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రజా ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పొందుతున్న వారికి సీఎం సహాయక నిధి నుండి చెక్కులు అందజేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు 8 మంది లబ్దిదారులకు పికేట్ క్యాంప్ కార్యాలయం లో చెక్కులను అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు వైద్యం అందుబాటులో ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ముఖ్యంగా నిరుపేదలకు వైద్యం కోసం సీఎంఆర్ ద్వారా నిధులను కూడా ఇస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఇప్పటికే కల్పించారని తెలిపారు.

ఎన్నో ఏండ్ల సమస్యకు పరిష్కారం

- త్వరలో తెరవనున్న తార్నాక జంక్షన్..
- నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

గత కొన్నేండ్లుగా మూసి వేయబడి ఉన్న తార్నాక చౌరస్తాను తెరిపించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పలు దఫాలుగా పోలీస్ కమిషనర్, జీహెచ్ ఎంసీ కమిషనర్‌కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించిన అధికారులు ప్రజలు తార్నాక జంక్షన్ వద్ద ఎదుర్కొంటున్న సమస్యలు, వాహనదారులకు జరిగే మేలు, తెరవాలంటే ఎలాంటి సమస్యలు తీసుకోవాలని విషయాలపై ఆరా తీసి త్వరలోనే తార్నాక జంక్షన్‌ను తెరిచేందుకు చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న తార్నాక డివిజన్ కాలనీ వాసులు డిప్యూటీ మేయర్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏండ్లుగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ యు టర్న్ సమస్యలు మోక్షం లభిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓయూ విద్యార్థినీల సమస్యను పరిష్కరించిన ఎన్ఎస్‌యుఐ



నవతెలంగాణ-ఓయూ

ఓయూ పీజీ మొదటి తరగతుల్లో ప్రవేశం పొందిన విద్యార్థినీలకు హాస్టల్ వసతి కేటాయించినప్పటికీ మెస్ (భోజనం) సౌకర్యం ఇప్పటి వరకు కల్పించలేదు. దీంతో వివిధ ప్రాంతాల నుండి ప్రవేశం పొందిన విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఓయూ ఎన్ఎస్‌యుఐ కమిటీకి తెలిపారు. దీంతో ఓయు అధ్యక్షుడు మేడ శ్రీను తన బృందంతో సెంటినరీ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ వార్డెన్‌కు ఫోన్ చేసి సమస్యలను వివరించారు. వెంటనే మెస్‌ను ప్రారంభించి విద్యార్థినీల ఆకలిని తీర్చాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన వార్డెన్ ఈ రాత్రి (శనివారం) నుండి మెస్ (భోజనం)ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎన్ఎస్‌యుఐ బృందానికి విద్యార్థినులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్, ప్రవీణ్ ఆర్ట్స్ కాలేజ్ జనరల్ సెక్రెటరీ, సురేష్, కార్తిక్, శివ ఓయూ బృందం సభ్యులు పాల్గొన్నారు.

వీసీ ప్రొ.నిత్యానందరావును సన్మానించిన ఓయూ జాక్ చైర్మెన్ కోత్తపల్లి తిరుపతి



నవతెలంగాణ-ఓయూ

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వీసీగా నియమితులైన ప్రొ. నిత్యానందరరావుని ఓయూ జేఏసీ చైర్మెన్ కోత్తపల్లి తిరుపతి కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం కోత్తపల్లి తిరుపతి మాటాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంను అకాడమిక్, పరిశోధన అభివృద్ధి పరంగా ముందుకు తీసుకుపోవడంలో వీసీ నిత్యానందరావు ఎప్పుడూ ముందంజలో ఉంటారన్నారు. ఆధునిక సమాజంలో పెరుగుతున్న సాంకేతికను ఉన్నత విద్యలో ప్రోత్సహించి మంచి ఫలితాలు రాబడుతారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రఘురాం, రంజిత్, శ్రీనివాస్, రమేష్, కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువతి మృతి



నవతెలంగాణ-ఓయూ

ద్విచక్రవాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటనలో యువతి మృతి చెందిన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల్ ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన రోహిత (25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. రోహిత శనివారం ఉదయం మెట్టు గూడ వైపు నుంచి ఉప్పల్ వైపు తన ద్విచక్రవాహనంపై వెళ్తుంది. తార్నాక జంక్షన్ దాటి, రిలయెన్స్ స్మార్ట్‌బజార్ ముందు నుంచి వెళ్తుండగా కోఠి నుంచి కుషాయిగూడకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ క్రమంలో రోహిత బస్సు చక్రాల కింద పడింది. ప్రమాదంలో యువతి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆర్టీసీ డ్రైవర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

స్వామి నారాయణ మందిరంలో అన్నకూట మహెూత్సవం

హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

రసూల్‌పూరలోని స్వామి నారాయణ దేవాలయంలో శనివారం గుజరాతి సమాజా ధ్వర్యంలో అన్నకుట మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారి భజనలు కీర్తనలతో ప్రాంగణం హెూరెత్తింది. అనంతరం స్వామి వారికి 1000 రకాలకు వంటకాలను స్వామి నైవేథ్యంగా సమర్పించారు. ఈ అన్న కోట మహెూత్సవ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజర య్యారు. వ్యాపారాలు విద్యతో పాటు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకో వాలని స్వామి నారాయణ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆత్మ చింతన దాస్ స్వామీజీ హాజరై ఆయన ప్రవచనామృతాలను అందించారు.

ఇండ్లపై తెగిపడిన హైటెన్షన్ వైర్లు

- ఎల్లారెడ్డిగూడలో ఇండ్లపైపడిన హై టెన్షన్ వైర్లు
- తొలగించాలంటూ స్థానికుల ఆందోళన



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎల్లారెడ్డిగూడ డివిజన్‌లోని స్థానిక ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఆఫీస్‌కు సమీపంలో గల ఎల్లారెడ్డి గూడ వడ్డెర బస్తీలో శనివారం ఉదయం హై టెన్షన్ వైర్లు తెగి సబ్‌స్టేషన్ మీదుగా ప్రక్కన ఉన్న డీఈ ఆఫీస్, ప్రభుత్వ పాఠశాల మీదుగా స్థానిక బస్తీలోని ఇండ్లపై పడింది. భయపడిన స్థానిక ప్రజలు వెంటనే స్థానిక కార్పొరేటర్ వనజ శ్రీనివాస్ యాదవ్‌కు, విద్యుత్ లైన్ మాన్‌లకు, అధికారులకు ఫోన్ల ద్వారా సమాచారం అందజేశారు. అధికారులు ఎవరూ గంట వరకు స్పందించలేదు. వెంటనే కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, స్థానికులతో కలిసి ఎలక్ట్రికల్ డీఈ ఆఫీస్ గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వనజ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో నలుగురు హై టెన్షన్ వైర్లు వల్ల చనిపోయారని 21-03-2022న అప్పటి బీఆర్ఎస్ నాయకురాలు ఎత్తిరి మనీలా (55) ఇదే హై టెన్షన్ వైర్లు తెగిపడి చనిపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, విద్యుత్ శాఖ అధికారులు గానీ, స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎవరూ పట్టించుకోలేదని, ఆమె కుటుంబానికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని నిరసనలో భాగంగా ఆమె ఫోటోను ఎలక్ట్రికల్ ఆఫీసు గోడకు తగిలించి భారీ నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ప్రమాదాలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లాలని, వెంటనే కావాల్సిన నిధులు మంజూరు చేసి ఇండ్ల పైన ఉన్న హై టెన్షన్ వైర్లను తొలగించి, స్థానిక ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు.

ఎలక్ట్రికల్ డీఈ వివరణ

ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ డీఈ ప్రేమ్ కుమార్‌ను వివరణ అడుగగా..గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను పూర్తిగా తొలగించి భూమి లోపల ఏర్పాటు చేయుటకు కావాల్సిన నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదన పంపించామని,

అయితే అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే హై టెన్షన్ వైర్లు తొలగించలేక పోయామని డీఈ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వామైన వెంటనే కావాల్సిన నిధులు మంజూరు చేస్తే ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను పూర్తిగా తొలగించి భూమి లోపల ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిధులు లేకపోవడంతోనే హై టెన్షన్ వైర్లు తొలగించలేక పోయామని తెలిపారు. ఇప్పుడు ఉన్న హై టెన్షన్ వైర్లు సబ్‌స్టేషన్‌పై నుండి, తమ ఆఫీస్‌పై నుండి కూడా వెళ్తున్నాయని, తమకు భయంగానే ఉందన్నారు. అవి ఎప్పుడు తెగిపడతాయో ఎవరూ ఊహించలేమన్నారు. వర్షం, ఈదురు గాలులు వచ్చినప్పుడు వైర్లు తెగిపోయే అవకాశం ఉంటుందన్నారు. శనివారం జరిగిన ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు.

పార్ట్ టైం టీచర్స్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం సమావేశం శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని ఓయూ, కేయు, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం (చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం), పియు, శాతవాహన విశ్వవిద్యాలయం, టియు, యంజియు, సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, మొదలగు విశ్వవిద్యాలయాల పార్ట్ టైం లెక్చరర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 10 సంవత్స రాలుగా విధ్వంసానికి గురైన విద్యా వ్యవస్థను నూతన రాష్ట్ర ప్రభుత్వం, విద్యారంగాన్ని పునర్వ్యవస్థీకరించే కార్యక్రమంలో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు, నూతన వీసీల నియామకం, నూతన విద్యా మండలి సమావేశాలు సీఎం వీసీలతో సమావేశాలు నిర్వహించడం, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటు, ఈ మొత్తం కార్యక్రమం రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను పునర్నిర్మించనుందనే విషయం హర్షణీయమన్నారు. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరిస్తుందని, గత ప్రభుత్వం పార్ట్ టైం అధ్యాపకులు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాకుండా అడ్డుకొని పార్ట్ టైం అధ్యాపకులను నయా వెట్టి చాకిరీ వ్యవస్థ వైపు నెట్టివేసింది. ఈ ప్రజా పాలనలో వ్యవస్థలను మార్పులో భాగంగా పార్ట్ టైం టీచర్ల వ్యవస్థలో మార్పు జరిగి పార్ట్ టైం అధ్యాపకులను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్‌గా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలలో వెలుగు నింపుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన లోగోను ఆవిష్కరించారు.

డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం పట్ల హర్షం

- సీఎం రేవంత్ రెడ్డి పాలన ఓ స్వర్ణ యుగం



నవతెలంగాణ-ఓయూ

మూడవ తరగతి నుండి పీజీ విద్య వరకు 7 ఏండ్ల తర్వాత భోజన ధరలు (డైట్ చార్జీలు) పదహారేండ్ల తర్వాత అలంకరణ వస్తు ధరలు (కాస్మోటిక్ చార్జీలు) ఏకంగా 40 శాతం పెంచటాన్ని హర్షిస్తూ శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ కోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థి నిరుద్యోగులు రేవంత్ రెడ్డి మాస్కులు ముఖానికి ధరించి కృతజ్ఞతలు తెలిపే ప్లకార్డులు పట్టుకొని వినూత్నంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన విద్యార్థి నిరుద్యోగుల పాలిటి స్వర్ణయుగమని అభివర్ణించారు. మూడవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు రూ.950 గా ఉన్న డైట్ చార్జీలను రూ.1330కు పెంచారు. 8వ నుండి పదవ తరగతి వరకు రూ.1100 ఉన్న డైట్ చార్జీని రూ. 1540కు, ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.1500 నుండి రూ.2100 డైట్ చార్జీలను సీఎం రేవంత్ రెడ్డి పెంచి విద్యార్థులకు మేలు చేశారని తెలిపారు. పదహారేళ్ల తర్వాత అలంకరణ సామాగ్రి ధరలను మూడో తరగతి నుండి ఏడవ తరగతి వరకు బాలికలకు రూ.55ల నుండి రూ.175లకు, 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు బాలికలకు రూ.75ల నుండి రూ.275లకు, బాలురకు మూడో తరగతి నుండి ఏడో తరగతి వరకు రూ.62లు ఉన్న ధరను రూ.150కు పెంచారని ఎనిమిదో తరగతి నుండి పదవ తరగతి వరకు రూ.62లు ఉన్న ధరను రూ.200లు పెంచారని మానవతారాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓయు నాయకులు పట్ల నాగరాజు, విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓయు నాయకులు దుర్గం వినోద్, విద్యార్థిని నిరుద్యోగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ హేమంత్ చౌదరి, ఓయూ నిరుద్యోగ జేఏసీ నాయకులు మల్లికార్జున్, అశోక్, సాయి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఓయూ వీసీ ప్రొ.కుమార్



నవతెలంగాణ-ఓయూ

తనపై విశ్వాసంతో ప్రతిష్టాత్మక అజ్ వీసీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రొ. కుమార్ మొలుగారం కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంకితభావంతో పనిచేస్తానని, ఓయూను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఇటీవలే నియమితులైన రాష్ట్ర విశ్వవిద్యాలయాల వీసీలు ఉన్నత విద్యామండలి చైర్మెన్, వైస్ చైర్మెన్‌తో సీఎం ఎ. రేవంత్ రెడ్డి ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఉన్నత విద్యారంగం, విశ్వవిద్యాలయాల్లో తీసుకురావాల్సిన సంస్కరణలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఎలాంటి సిఫార్సులకు తావులేకుండా కేవలం ప్రతిభ, సామాజిక సమీకరణలతో మాత్రమే వీసీలను నియామకం జరిగిందని వీసీలకు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఉన్నత విద్యకు సంబంధించి గడిచిన పదేండ్లలో దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి పునరుద్ధరించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని కోరారు. విద్యాసంస్థలు డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులకు అవసరమైన కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పాల్గొన్నారు.

సమన్యాయానికి కుల గణన తోడ్పాటు



- ఎంపీ సురేష్ షట్కర్

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపడిన కులగణనతో జనాభా ఆధారంగా అన్ని వర్గాలకు సమన్యాయం లభిస్తుందని పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో కుల గణనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ షట్కర్, సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పటోళ్ల సంగమేశ్వర్, దినేష్ పటేల్, సూర్య శ్రావణిలతో కలసి నాలుగవ తేదీ నుంచి ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి కులగణాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని యోజనతో బ్రోచర్‌ని ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ఎంతో ప్రాధాన్యత కలిగిందన్నారు. కుల గణన కోసం వచ్చే అధికారులకు సహకరించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాలలో ఒక క్రమ పద్ధతిలో ప్రజలు అధికారులకు సమగ్ర వివరాలు అందించడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. భవిష్యత్తులో అన్ని రకాల ప్రభుత్వ పథకాలకు కులగణన ప్రామాణికం అవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం సమాజంలో తక్కువ జనాభా కలిగిన వర్గాలు అత్యధిక ప్రయోజనాలు పొందుతూ అధిక జనాభా కలిగిన వర్గాలు అన్యాయానికి గురవుతున్నాయన్నారు. వాటిని సరి చేసేందుకే తమ నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్త కులగణన జరగాలని కోరుకున్నట్లు చెప్పారు. ఆయన ఆశయాల మేరకే రాష్ట్రంలో కులగరణ జరగనుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు పాటిల్, శెట్టి శివకుమార్, రాచప్ప, శివ శరణ్,మధు,రఘు,రాకేష్, మహేష్, పృథ్వీరాజ్, రాజు శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

షిర్డీ సాయి అందరివాడు.. దుష్ప్రచారాలు వద్దు



- షిరిడి సాయి విశ్వ సామజ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

సాయి తత్వంతో ప్రజలందరూ ఏకం కావాలని సాయిని దత్తాత్రేయ రూపంలో అలాగే ఇతర దేవతల ఆరాధనలో ఆయన్ని ఒకరిగా చూడాలో తప్ప విమర్శలు చేయడం తగదనీ సాయి భక్తుడు మైనంపాటి ప్రసాద్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొంతమంది ఈ మధ్య షిర్డీ సాయిని దూషిస్తూ మాట్లాడుతున్నారని ఆయనను ఒక మతానికి పరిమితం చేస్తూ మాట్లాడుతున్నారని, అటువంటి వారి ఆరోపణలను ఖండిస్తున్నామని ప్రసాద్ తెలిపారు. సాయి భక్తులు అందరూ సంఘటితం కావాలని సాయి బాబా ఏ మతానికి చెందిన వారు కారనీ దానికి కావాల్సిన ఆధారాలతోనే తను సమావేశంలో మాట్లాడుతున్నట్లు తెలిపారు. విలేకరుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సాయి భక్తులు ఎం.జ్యోతి, రుద్రే నగేష్, కృష్ణ చైతన్యలు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేపై సిబ్బందికి శిక్షణా తరగతులు

- ప్రతి ఇంటి యజమాని నుండి వివరాలు సేకరించాలి
- ప్రతి ఇంటి తలుపులకు సర్వే పూర్తి చేసినట్లు స్టిక్కర్లు అంటించాలి
- జీహెచ్ఎంసీ సర్కిల్-19 డిప్యూటీ కమిషనర్ జికియ సుల్తానా



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జీహెచ్ఎంసీ కమిషనర్, శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం యూసుఫ్ గూడ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్ డివిజన్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆరోగ్య-కుటుంబ వెల్ఫేర్ ఆఫీసు సర్వేలో పాల్గొనే అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్‌లకు, జీహెచ్ఎంసీ ఉద్యోగస్తులకు రాబోయే సామాజిక-ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కులాలకు సంబంధించిన శిక్షణా సమావేశాలు నిర్వహించారు. (ఎస్ఈఈఈపీసీ) సర్వే. యూసుఫ్‌గూడ డిప్యూటీ కమిషనర్ జికియ సుల్తానా, డీపీఓ వెంకట కృష్ణారావు పర్యవేక్షణలో (ప్రభుత్వ ఉపాధ్యాయురాలు) శ్రీమతి వాని, శ్రీమతి లక్ష్మి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సెషన్‌లలో అధికారులు, సిబ్బంది, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు , ప్రయివేటు స్కూల్ టీచర్లు పాల్గొన్నారు. సర్వే కోసం సూపర్‌వైజర్లు ఎన్యూమరేటర్‌లు ఎస్ఈఈఈపీసీ సర్వేలో పాల్గొని సర్కిల్ 19 పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించడం ద్వారా సమగ్ర డేటాను సేకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. వారు తెలిపిన ముఖ్యమైన విషయాలు, ఒక్కో ఎన్యుమరేటర్ 150 ఇండ్లను సందర్శిస్తారు. సూపర్‌వైజర్లు 10 ఎన్యుమరేటర్ బ్లాకులను పర్యవేక్షిస్తారు. ఎన్యుమరేటర్‌లు ప్రతి ఇంటిపై సర్వే స్టిక్కర్‌ను వర్తింపజేస్తారు . పౌరుల నుండి వివిధ అంశాలపై డేటాను సేకరించడానికి నిర్దేశించిన 75-నిలువుల ప్రొఫార్మాను పూర్తి చేస్తారు. భవిష్యత్ ప్రణాళిక , అభివృద్ధిని తెలియజేయడానికి సామాజిక-ఆర్థిక డేటాను సేకరించడానికి రాష్ట్రవ్యాప్త ప్రయత్నంలో భాగంగా, యూసఫ్‌గూడ సర్కిల్ 19 పరిధిలో డేటా సేకరించడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా తెలిపారు.

ఘనంగా సదర్ సమ్మేళన ఉత్సవాలు





నవతెలంగాణ-కంటోన్మెంట్

న్యూ బోయిన్‌పల్లి కాంసారి బాజార్ జయనగర్ చౌరస్తా బోయినపల్లి యాదవ సంఘాల ఆధ్వర్యంలో సదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సదర్ కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అలంకరించిన దున్నపోతులతో ప్రదర్శన నిర్వహించారు. చిన్నతోకట్ట, కాంసారి బాజార్, జయనగర్ చౌరస్తాలో సదర్ సమ్మేళన ఉత్సవాలు నిర్వహించారు. బోయిన్‌పల్లిలో పలు ప్రాంతాల్లో జరిగిన సదర్‌లో మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యుడు పాండు యాదవ్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పలు యాదవులు నిర్వహించిన సదర్ సమ్మేళనంలో కార్యక్రమంలో కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదవులను సన్మానించారు.

సదర్ సమ్మేళనలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం

పాత బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సదర్‌లో పాల్గొన్నారు. తన డివిజన్ నుండి వచ్చిన యాదవులకు స్వాగతం పలికి సన్మానించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ది జింజీర్, గార్లిక్, పొటాటో, మర్చంట్స్, అసోసియేషన్, నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఈ మేరకు శనివారం సిద్ధి అంబర్ బజార్ వద్ద ఉన్న తారక్ హెూటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి అఫ్జల్ గంజ్ ఎస్ఐ జగదీష్, బీజేవైఎం సెంట్రల్ జిల్లా సెక్రెటరీ దేవర వంశీలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎం.నరేందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా సురేష్ జార్జ్, కోశాధికారిగా డి. శశికాంత్, ఉపాధ్యక్షులుగా డి.అనంతరం, కలీం, డి.శివకుమార్, జాయిన్ సెక్రటరీగా డి. గోపాల్ యాదవ్, గౌరవ సలహాదారులుగా క్యాథమ్ రాధాకృష్ణ, ప్రవీణ్ ఓరా, సి. పరమేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా సైదా వలి, బి.మల్లేష్, ఏ శేషాద్రి గౌడ్, ఇర్షాద్, రితేష్ ఓజ, సచిన్(లాలా), జేమ్స్, మురళి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నూతనంగా ఏర్పాటైన ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | నవంబర్ 03, 2024 | www.navatelangana.com

ఇన్స్పెక్టర్ సైదయ్యను కలిసిన పత్తికుమార్



నవతెలంగాణ-కాప్రా

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఇన్‌స్పెక్టర్ సైదయ్యను మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల అంశంలో ప్రతీఒక్కరి సహకారం అవసరమన్నారు. ఇన్‌స్పెక్టర్‌ను సన్మానించిన వారిలో సతీష్ యాదవ్, సాయిలు, తదితరులున్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన

- నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్‌రెడ్డి



నవతెలంగాణ-కీసర

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ఎన్యుమరేటర్లు నాగారం పురపాలక సంఘ పరిధిలో నిర్వహిస్తున్న డోర్ టూ డోర్ సర్వేను మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ ఎన్యుమరేటర్లతో మాట్లాడుతూ.. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

'రిజర్వేషన్ల దామాషా'పై అభిప్రాయ సేకరణ

- 7న రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఏర్పాటు
- హాజరుకానున్న బీసీ కమిషన్ సభ్యులు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి గల పార్టీలు, ప్రజల నుంచి సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపనలను స్వీకరించడానికి తెలంగాణ బీసీ కమిషన్ అభిప్రాయ సేకరణ చేపట్టడానికి నిర్ణయించినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ విచారణను రంగారెడ్డి కలెక్టరేట్‌లో బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్ నేతత్వంలోని సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, మెంబర్ సెక్రెటరీతో కూడిన సభ్యుల బృందం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఆయా కులాల స్థితిగతులపై తెలంగాణ కమిషన్ బృందానికి వ్యక్తులు, బీసీ సంఘాలు, సంచార జాతులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కుల సంఘాలు, నమోదిత, నమోదుకాని అసోషియేషన్ల నుంచి వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, వారి సంబధిత కేసులను పేర్కొంటూ స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, అక్షేపనలను సభ్యుల ముందు హాజరై ప్రకటనలో ఇచ్చిన నమూనాలో "వెరిఫికేషన్ అఫిడవిట్" తో పాటు 6 సెట్లలో తెలుగు లేదా ఆంగ్లం లేదా ఏదైనా బాషలో తెలంగాణ బీసీ కమిషన్‌కు సమర్పించాలని తెలిపారు. ఈ నోటిఫికేషన్ పూర్తి సమాచారం https://www.telangana.gov.in వెబ్ సైట్‌లో ఉంటుందని తెలిపారు.

చర్లపల్లిని ఆదర్శంగా అభివృద్ధి చేస్తా



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌కు అవసరమైన నిధులను వెచ్చించి ఆదర్శ డివిజన్‌గా అభివృద్ధి పరుస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఏఎస్‌రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, నేమూరీ మహేష్ గౌడ్, సారా అనిల్ ముదిరాజ్, గంప కృష్ణ, సారా వినోద్ ముదిరాజ్ తదితరులు చర్లపల్లి డివిజన్ అభివృద్ధి విషయమై ఎమ్మెల్యేను కలిశారు. కుషాయిగూడ పోచమ్మ గుడి డిమార్ట్, శివ సాయి నగర్, వాసవీ శివ నగర్ ప్రధాన రహదారిలో బాక్స్ డ్రైన్, రోడ్డు నిర్మాణం, చర్లపల్లి శ్మశాన వాటిక అభివృద్ధి చేయాలని కోరారు. విస్టా ఓమ్స్‌లో జంపింగ్ ద్వారా తప్పుగా వచ్చిన లక్షల రూపాయల నీటి బిల్లుల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని చర్లపల్లి డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు జైపాల్ రెడ్డి, రాళ్ల బండి శ్రీనివాస్, వీరబ్రహ్మం పాల్గొన్నారు.

ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శన



నవతెలంగాణ-కాప్రా

పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞానోత్సవాల్లో భాగంగా శనివారం ఈసీఐఎల్ నారాయణ స్కూల్‌లో డాక్టర్ ఏఎస్ రావు బయోపిక్ సినిమాను, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్ ఆధ్వర్యంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు ఉన్నతమైన వ్యక్తిత్వం గల వారని చెప్పారు. తిండికి కరువైనా, విద్యను ప్రేమించి ఉన్నత చదువులు చదివారని తెలిపారు. విదేశాల్లో చదివినా అక్కడే స్థిరపడకుండా భారతదేశానికి వచ్చి ఎన్నో ఉత్పత్తులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈసీఐఎల్‌ను ఈ ఏరియాలో నిర్మించి వేలాది మందికి ఉద్యోగాలు, లక్షలాది మందికి ఉపాధి, కోట్లాదిమందికి స్ఫూర్తి ఇచ్చారన్నారు. అనేక మంది శాస్త్రవేత్తలు స్వాతంత్ర పోరాట సమయంలో భారతదేశానికి వచ్చి దేశానికి అనేక సేవలు చేశారని చెప్పారు. ఆ మహనీయుడి జీవితం గురించి మనందరం తెలుసుకోవాలన్నారు. ఆయన చెప్పిన నడవడిని ఆచరణలో పెట్టి పయనించాలని చెప్పారు. అనంతరం టీచర్లు మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు పయనించిన తీరు మనందరం ఆదర్శంగా తీసుకొని, చదువును లక్ష్యంగా చేసుకొని విజ్ఞానవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ శ్రీమన్నారాయణ అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ.. నారాయణస్కూల్‌లో విద్యార్థుల ప్రతిస్పందన చాలా ప్రోత్సాహకరంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు జీవ పరిణామ సిద్ధాంతంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వారికి నాలుగో తేదీన కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు.

విజ్ఞానోత్సవ్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు యూడబ్ల్యూహెచ్, ఆకృతి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞానోత్సవ్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితంలో జ్ఞానాన్ని మెరుగుపరచాలని కేంద్రీయ విశ్వవిద్యాలయంలో క్విజ్ డిబెట్, ఉపన్యాసం, వ్యాసరచన, విజ్ఞాన్ ఉత్సవ్ పేరిట యూడబ్ల్యూహెచ్ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో ఆకృతి ప్రాజెక్ట్‌లో భాగంగా ఎక్స్‌పోజర్ విజిట్ అనే ప్రోగ్రాం సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కాంపిటీషన్‌లో ఎంపీహెచ్ఎస్ తిరుమలానగర్ స్కూల్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొనడం మంచి పరిణామం అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సంస్థలకు, పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



నవతెలంగాణ-ఉప్పల్

కాలనీ సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. చిల్కానగర్ డివిజన్‌లోని బాలాజీ ఎంక్లేవ్‌లోని కాలనీ సమస్యలపై కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో వార్డు కార్యాలయంలో కార్పొరేటర్‌కు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, కాలనీ నాయకులు మాట్లాడుతూ.. కాలనీలోని పలు రోడ్లల్లో చెత్త డంపింగ్ యార్డుగా మారుతుందన్నారు. సీనియర్ సిటిజెన్‌కు భవనం ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా అంశాలపై నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. కాలనీలో సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బాలాజీ ఎంక్లేవ్ ప్రధాన కార్యదర్శి కవిన్ కెన్నెడీ, జాయింట్ సెక్రెటరీ శశికుమార్ తదితరులున్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఏఎస్‌రావుకు నివాళ్లు..



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్‌రావు 21వ వర్ధంతి సందర్భంగా కమలానగర్ ఆఫీసులో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ముందుగా ప్రముఖ రచయిత జయ ప్రకాష్ ఏఎస్‌రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏఎస్‌రావు గొప్ప దార్శనీకుడని అని చెప్పారు. కడు పేదరికంలో జన్మించి, తిండికి కూడా ఇబ్బందులు పడి, చదువును ప్రేమించి ఉన్నత చదువులు చదివారని చెప్పారు. అమెరికా స్టాంఫర్డ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదివి ఇండియాకు వచ్చి దేశ స్వావలంబనకు పనిచేశారని చెప్పారు. ఆయన దేశ ప్రయోజనాలే మిన్నగా దేశ సేవకు అంకితం అయ్యారని అన్నారు. స్ఫూర్తి గ్రూప్ సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు ఎంతో మహోన్నతమైన వ్యక్తిత్వం కలవారని అన్నారు. అధ్యక్షుడు గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్ రావు జయంతి సెప్టెంబర్ 20 నుండి వర్ధంతి అక్టోబర్ 31 వరకు డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞానోత్సవాలు నిర్వహించామని చెప్పారు. దానిలో ఇప్పటికే దాదాపు 10 విద్యాసంస్థలు 20 నివాస ప్రాంతాలు మహా మనీషి డాక్టర్ ఏఎస్ రావు చిత్ర ప్రదర్శన, విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్ ప్రసంగాలు చేశారని తెలిపారు. విద్యాసంస్థల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించాని చెప్పారు. ప్రతిభ కనబరిచిన వారికి నవంబర్ 4వ తేదీన కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో ముగింపు సభ నిర్వహించి బహుమతి ప్రదానం చేస్తామన్నారు. అనంతరం రుక్కయ్య, చంద్రశేఖర్, శివ ప్రసాద్, జయరాజ్‌లు ప్రసంగించారు. అనంతరం సభ్యులందరూ డాక్టర్ ఏఎస్ రావు చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్. శ్రీనివాస్, శ్రీనివాసరావు, రుక్కయ్య, జయరాజ్, హరి ప్రసాద్, యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థుల ఉత్తమ ప్రతిభ





- విద్యార్థులను అభినందించిన హెచ్ఎం

నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం కేశవరం జిలా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థి అఖిల 43వ జూనియర్ అంతర్ జిల్లా ఖోఖో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానంలో నిలిచి పతకం సాధించింది. శనివారం ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయులు, తదితరులు అఖిలను అభినందించారు. గత నెల వివిధ ప్రాంతాల్లో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ జిల్లాస్థాయి ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలలో కేశవరం స్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన విద్యార్థులను, వ్యాయమ ఉపాధ్యాయురాలు వరలక్ష్మిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.


శ్రీరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఈటల



నవతెలంగాణ-కీసర

కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కీసర గుట్ట భవానీ శ్రీరామలింగేశ్వర స్వామిని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ళ విక్రంరెడ్డిలు శనివారం దర్శించుకున్నారు. ఆలయ మండపంలో ఎంపీకి వేదపండితులు స్వామి వారి ఆశీర్వచం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ తటాకం నాగలింగం శర్మ ఆలయ ఈఓ తో పాటు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల రెడ్డి, మండల అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగారం కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ గౌడ్, అశోక్ ముదిరాజ్, మెట్టు కృష్ణ యాదవ్, సుధాకర్, గుండెబోయిన ఐలయ్య యాదవ్, తదితరులున్నారు.

రొటీన్ ఇమ్యూనైజేషన్‌పై జిల్లా స్థాయి శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

రొటీన్ ఇమ్యూనైజేషన్‌పై రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం శనివారం మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ ఎం.సరస్వతి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి శిక్షకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన వైద్య అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ వ్యాక్సినేషన్‌ను పెంచడం, ఆరోగ్య సేవల అందుబాటును మెరుగుపర్చ డమే లక్ష్యంగా ఈ శిక్షణను నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ఆరోగ్యశాఖ ప్రాథమిక ఆరోగ్య సేవల్లో సమగ్రత, సామర్థ్యాన్ని పెంచడానికి కృషి చేయనున్నట్టు తెలిపారు.

అధికారికంగా 'సదర్ సమ్మేళనం' వేడుకలు




- ధన్యవాదాలు తెలిపిన యాదవ ఐక్య వేదిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

'సదర్ సమ్మేళనం' వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండగగా గుర్తిస్తూ జీవోను విడుదల చేయడం పట్ల యాదవ ఐక్య వేదిక హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. జీవో విడుదలకు కీలక పాత్ర పోషించిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. యాదవ ఐక్య వేదిక తరుపున యల్లావుల చక్రధర్‌యాదవ్, ఎం.బీ.కృష్ణయాదవ్, జంగిటి మురళీధర్ యాదవ్, నాగెల్లి అంజన్‌యాదవ్, జంగిటి ప్రవీణ్ యాదవ్, ఉడత రామ్‌యాదవ్, ముడికె శ్రీనివాస్‌యాదవ్, పి.రామోహన్ యాదవ్, కె.సుధాకర్ యాదవ్, మేకల రాములు యాదవ్, జంగాల శంకర్ యాదవ్, బొల్లబోయిన శ్రీనివాస్ యాదవ్, బోయిని శంకర్, మహేష్ యాదవ్ యాదవులకు శుభాకాంక్షలు తెలిపారు.

జలమండలిలో ఐదుగురికి కారుణ్య నియామకం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో ఐదుగురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగానే మరణించిన ఉద్యోగుల వారసులకు వారి వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి ఈ నియామక పత్రాలను శనివారం వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పని చేసి బోర్డుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్.ప్రవీణ్ కుమార్, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత సమాఖ్య మేడ్చల్ మండలాధ్యక్షుడిగా కే.సహేందర్





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల దళిత సమాఖ్య మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన కె.సహేందర్ నియమితులయ్యారు. శనివారం తెలంగాణ దళిత సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు రామ్మోహన్ కె.సహేందర్‌కు నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని వెల్లడించారు.

అయ్యప్ప ధర్మ ప్రచార సభ

రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా రొండా మల్లారెడ్డి





నవతెలంగాణ- మేడ్చల్

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా మేడ్చల్ మండలంలోని పూడూరు గ్రామానికి చెందిన రొండా మల్లారెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం పూడూరు గ్రామంలోని హరిహర నందన అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన సమావేశంలో జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్, జాతీయ ప్రధాన కార్యదర్శి వేతి తిరుమలరావు, తెలుగు రాష్ట్రాల కన్వీనర్ రాచర్ల రమేష్, జాతీయ కార్యదర్శి సిరిశెట్టి రాజేష్, రాష్ట్ర కార్యదర్శి కర్ర సిద్దు పాల్గొని రొండ మల్లారెడ్డిని తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల గురవయ్య, రాష్ట్ర జోనల్ కార్యదర్శి జాప మల్లేష్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సాయిలు, జిల్లా కార్యదర్శి మధు,జిల్లా కోశాధికారి నరసింహ, మేడ్చల్ జిల్లా పీఆర్వో సురేష్, ఈసీ సభ్యుడు మహేష్, ఏబీఏపీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక మాసం ప్రత్యేక పూజలు



నవతెలంగాణ -శామీర్‌పేట

శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం శామీర్ పేట మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధానార్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు పూజలను నిర్వహించారు. కార్తీకమాసం తొలిరోజు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కాగా పూజారి గోత్రనామాలతో అర్చనలు చేసి స్వామివారికి అభిషేకం చేసి భక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు.

నేడు విద్యుత్తు సమస్యలపై సదస్సు



నవతెలంగాణ-శామీర్‌పేట

విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నేడు (ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి 1గంట వరకు విద్యుత్తు సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు శామీర్ పేట ఏఈ రాఘవేంద్రరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ బిల్లులు ఎక్కువగా వచ్చినా మరేదైనా సమస్య ఉంటే ఈ సదస్సులో అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.

'బ్రెయిన్ స్ట్రోక్'పై అవగాహన

నవతెలంగాణ-సిటీబ్యూరో

బ్రెయిన్ స్ట్రోక్ సమస్య, దాని లక్షణాలు, అందుబాటులో ఉన్న చికిత్సా పద్ధతుల గురించి వివరించేందుకు ప్రపంచ స్ట్రోక్ డే సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి చెందిన స్ట్రోక్ స్పెషలిస్ట్ డాక్టర్ అనిరుధ్ రావు దేశ్‌ముఖ్ మాట్లాడుతూ 'బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినప్పుడు మెదడులో రక్తప్రసారం నిలిచిపోయి.. దానివల్ల ఏదైనా ఒక ప్రాంతం చనిపోతుంది. ఏ ప్రాంతం పాడైందో అందుకు సంబంధించిన సమస్య లక్షణాలు మనకు కనిపిస్తాయి. గుండెపోటులా కాకుండా ఇందులో పలు రకాల అవయవాలపై ప్రభావం కనిపించొచ్చు. చూపు పోవడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, మూతి వంకర పోవడం, మాట రాకపోవడం, నడవలేకపోవడం.. ఇలాంటివన్నీ స్ట్రోక్ లక్షణాలే. ఇవి వచ్చినప్పుడు మొదటి మూడు గంటల్లోగా సరైన ఆస్పత్రిలో సరైన వైద్యుడి వద్దకు తీసుకెళ్తే వెంటనే నయం చేయొచ్చు. స్ట్రోక్ తీవ్రతను బట్టి ఇంజెక్షన్ ఇవ్వడం, మెకానికల్ థ్రాంబెక్టమీ చేయడం లేదా అవసరాన్ని బట్టి శస్త్రచికిత్స చేయడం లాంటి చికిత్సా పద్ధతులు పాటిస్తాం. ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో ఈ అన్ని రకాల చికిత్సలకు అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయి. ఇక్కడ ఒక స్ట్రోక్ స్పెషలిస్టు, న్యూరాలజిస్టు, న్యూరోసర్జన్లు, స్పీచ్ థెరపిస్టు, ఫిజియోథెరపీ డిపార్ట్‌మెంటు, సైకాలజిస్టు, సైకియాట్రిస్టు.. ఇలా అందరూ ఉన్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరికీ వైద్య నిపుణులతో ఉచిత కన్సల్టేషన్ సదుపాయం కల్పించారు. స్ట్రోక్ వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దీర్ఘకాలంలో చేయాల్సిన, చేయకూడని అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్ట్రోక్ స్పెషలిస్టు డాక్టర్ అనిరుధ్ రావు దేశ్‌ముఖ్, న్యూరాలజిస్టు డాక్టర్ నీలోఫర్ అలీ, న్యూరో సర్జన్ డాక్టర్ అనిరుధ్ కె.పురోహిత్, స్పీచ్ థెరపిస్టు డాక్టర్ మోహన్ ఘంటసాల, ఫిజియోథెరపిస్టు డాక్టర్ షెరిన్ శామ్యూల్, సైకాలజిస్టు డాక్టర్ జాన్సే థామస్, డైటీషియన్ జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
4
ఆదివారం | నవంబర్ 03, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిట్టా సునీల్



నవతెలంగాణ-కూకట్ పల్లి
ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్ జన్మదిన సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ మంచ్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె పి.వివేకానంద్‌ను రంగారెడ్డినగర్ డివిజన్ విజయనగర్ కాలనీ బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బాలునేత, నాగరాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



- **ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శనివారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేని కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి నియోజకవర్గ పరిధిలో మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.

కంటి చూపుపై అశ్రద్ధ చేయకండి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కంటి చూపుపై అశ్రద్ధవహించొద్దని, సర్వేంద్రియానం నయనం ప్రధానమని ఎస్.పి ఆర్.గ్లోబల్ ట్రస్టు, పాఠశాల చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి, చిత్తారమ్మదేవి నగర్‌లో ఎస్పిఆర్ గ్లోబల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ వైద్య శిబిరాలు వరమని ఆయన తెలిపారు. పెద్ద సంఖ్యలో రావడంతో సమయం సరిపోక చాలామందికి వైద్య పరీక్షలు చేయించుకోలేకపోయారని మరో 10 రోజుల్లో ఈ వైద్య శిబిరం మళ్లీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎస్పీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో దశలవారీగా పేద ప్రజల నివాసిత ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యులచే 250 మందికి పైగా కంటి పరీక్షలు చేశారు. చూపు మందగించిన వారికి కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. మన శరీర అవయవాల్లో అత్యంత ముఖ్యమైనవి కళ్ళని నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం కారణంగా చాలామందికి చూపు సమస్యలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్‌లో ఉచిత ప్రవేశం పొందడం అభినందనీయం

- **ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ**

నవతెలంగాణ-కూకట్ పల్లి
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీకి చెందిన, షౌఖత్ అలీ మున్న కుమార్తె ఖినా సుమయిరా వరంగల్‌లోని ప్రతిమ ఆస్పత్రి లో వైద్య విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంబీబీఎస్‌లో ఉచితంగా ప్రవేశం పొందడం చాలా అభినదించదగ్గ విషయమన్నారు. వైద్య వృత్తి సమాజంలో గొప్ప వృత్తి అని, ప్రాణం పోసే డాక్టర్ వృత్తి గొప్పదని, బాగా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు గల డాక్టర్‌గా సమాజంలో సేవ చేయాలని పేద వారికి, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించాలని అకాంక్షిస్తున్నాని అన్నారు.



శ్మశాన వాటిక పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా స్మశానవాటికలో, సుమారు కోటి రూపాయల నిధులతో, జరుగుతున్న సుందరికరణ పనులలో భాగంగా నిర్మిస్తున్న, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శంశిగుడా స్మశానవాటికలో ఇప్పటికే ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. స్మశాన వాటికలో మొక్కలను పెంచి ఉద్యానవనం ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలియచేసారు. అంతిమయాత్రలో కూడా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, ఏఇ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనపై సన్నాహక సమావేశం



నవతెలంగాణ-దుండిగల్
మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కుల గణన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కెవిఆర్ గార్డెన్స్ కొంపల్లి నందు నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. సమగ్రహ ఇంటింటి సర్వే కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేస్తూ ప్రతి ఇంటికి కుల గణన సర్వే నిర్వహించే అధికారులకు తోడ్పడాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కుల గణన సర్వే ఏర్పాటు చేస్తుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, జెడ్పీటీసీ చైర్ పర్సన్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత రావు, కూన శ్రీశైలం గౌడ్, జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్ ,డాక్టర్ జి.వి. వెన్నెల, డిసిసి అధ్యక్షులు కే.యమ్ ప్రతాప్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్న శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు భవాని, జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- **మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
సీఎం రిలీఫ్ ఫండ్ అనారోగ్య సమయంలో నిరుపేద ప్రజలకు ఒక వరం లాంటిదని ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యపరంగా క్షేమంగా ఉండాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ చేయూతనిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీవిద్య అనే మహిళ అనారోగ్యంతో శస్త్ర చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రిలో చేరడంతో, ఆమె భర్త మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ని సంప్రదించి, ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించేందుకు సహాయం చేయాలని కోరారు. తక్షణమే మాజీ ఎమ్మెల్యే స్పందించి, ఇంఛార్జ్ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయల ఎల్.ఓ.సిని మంజూరు చేయించారు. మంజూరైన లక్ష రూపాయల ఎల్.ఓ.సి పత్రాలను సదరు బాధిత కుటుంబానికి శనివారం మాజీ ఎమ్మెల్యే సచివాలయ ఆవరణలో అందజేశారు. ఆపద సమయంలో స్పందించి, తక్షణ సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యేకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.



బలహీన వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్



- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం**

నవతెలంగాణ-బాలానగర్
కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాల పక్షపాతి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ కుల గణ పక్రియపై సలహాల సన్నాహక సమావేశం శనివారం కొంపల్లిలోనీ కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహిచారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ.. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడగానే సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన చేస్తామని గతంలో రాహుల్ గాంధీ మాట ఇచ్చారని, ఆమాటను నిలబెట్టడం ప్రతి కాంగ్రెస్ నాయకుడి బాధ్యతన్నారు. బలహీన వర్గాల సామాజిక న్యాయం సంపద సమాన పంపిణీ కొరకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. 1931లో మొదటి సారి సమగ్ర కుల గణన జరిగిందని, ఆ తర్వాత కాంగ్రెస్ హయాంలోనే 2011లో కులగణన జరిగిందని, తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే కుల గణన జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ విప్లవాత్మక నిర్ణయాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కార్మికుల అడ్డాలో షెడ్డు నిర్మాణానికి సహకరించండి

- **సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్**

నవ తెలంగాణ - బాలానగర్
కార్మికుల అడ్డాలో షెడ్డు నిర్మాణానికి సహకరించాలని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘర్ ఆస్ బెస్టాస్ అడ్డా సమస్యపై కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూకట్ పల్లి జోన్ పరిధిలో ఉన్న ఆస్ బెస్టాస్ కాలనీ కమాన్ వద్ద గత 10 సంవత్సరాల నుంచి భవన నిర్మాణ కార్మికులు అడ్డాగా చేసుకుని ఒక చిన్న షెడ్డును వేసుకుని కార్మికుల సమస్యలు, ప్రతి అమావాస్య రోజు సమావేశం నిర్వహించుకుంటున్నారని తెలిపారు. షెడ్డు వేసినప్పుడు కేవలం 50 మంది కార్మికులు ఉండేవారని నేడు 300 మంది కార్మికులు ప్రభుత్వం గుర్తింపు పొంది, ప్రతి అమావాస్యకు వస్తున్నారని తెలిపారు. వర్షా కాలంలో కార్మికులకు ఇబ్బంది అవుతుందని, షెడ్డును పొడిగించుకుంటే సమస్య తీరుతుందని, భవన నిర్మాణ కార్మికులకు తగిన సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం, కూకట్ పల్లి ఏఐటీయూసీ కార్యదర్శి జి.కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు హరినాథ్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగప్ప, బాలాజీ, మోహన్ రావు, ఎసేబు, దావీద్, మనోహర్ చారీ పాల్గొన్నారు.



ఎస్ఎన్‌డీపీ పనులను ప్రారంభించిన హన్మంత్ రెడ్డి



నవతెలంగాణ-దుండిగల్
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాధిలోని 17వ డివిజన్ కౌసల్య కాలనీ ఎస్ఎన్ డిపి నాలా స్లేప్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 40లక్షల మంజూరు చేసారు. ఈ సందర్భంగా శనివారం కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి విచ్చేసి పనులను ప్రారంభించారు. అనంతరం కౌసల్య కాలనీ సభ్యులు ఆయనకు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సత్యనారాయణ, గంగా, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

సదర్ వేడుకలతో ఐక్యతను చాటుతున్న యాదవ సోదరులు



- **తూము శ్రావణ్ కుమార్**

నవతెలంగాణ-కూకట్ పల్లి
సదర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ ఐక్యతను చాటుతున్న యాదవ సోదరులను మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ అభినందించారు. హైదరాబాద్ తెలంగాణ యాదవ మహాసభ మోతీనగర్, తెలంగాణ యాదవ మహాసభ ఎర్రగడ్డ, మూసాపేట యాదవ సంఘం వారి ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించిన సదర్ సమ్మేళనానికి, ముఖ్య అతిథిలుగా తూము శ్రావణ్ కుమార్ హాజరైయ్యారు. ఆయనతో పాటు, మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, హాజరై దున్నపోతుల విన్యాసాలను తిలకించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. దీపావళి మరుసటి రోజున హైదరాబాద్ మహానగరంలో యాదవ సోదరులు, సదర్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ, ఐక్యతను చాటుతున్నారని, హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ వేడుకలు నేడు తెలంగాణ రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో నిర్వహించడం శుభ పరిణామం అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాదవ కుల సోదరులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబు రావు, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, ఉప్పు రాము, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

పిలిస్తే పలికే నాయకుడు మాధవరం కృష్ణారావు

- **బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా**

నవ తెలంగాణ-బాలానగర్
కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పలిస్తే పలికే నాయకుడని బాలానగర్ డివిజన్ పరిధిలోని బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా అన్నారు. శనివారం టీఆర్ఎస్ కెవీ అధ్యక్షులు శ్రీనివాసరాజు, రాంగోపాల్‌తోకలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ఆయన కార్యాలయంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహ్మద్ ఖాజా మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని స్థానిక ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా నేనున్నానంటూ పలికే నాయుడు ఎమ్మెల్యే కృష్ణారావు సాధ్యం కాని పనులను సైతం సుసాధ్యం చేసి చూపించి సమర్ధ నాయకుడని అభినందించారు.



పచ్చదనం కోసం పార్కులను సంరక్షించుకోవాలి

- **హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ
రాబోయే తరాలకు పచ్చదనాన్ని ఇవ్వడానికి తమవంతు బాధ్యతగా స్థానికులందరూ పార్కులను సంరక్షించుకోవాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శనివారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ పార్కుని ఆయన డిప్యూటీ కమీషనర్ కృష్ణయ్యతో, జీహెచ్ఎంసీ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్ లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ పార్క్ లోకి వాకింగ్‌కు వచ్చేవారికి ఇబ్బందులు తలేత్తకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సందర్శకుల కోసం పార్క్ గోడలపై వినూత్నమైన చిత్రాల వేయించి, పార్క్ చుట్టుపక్కల మొక్కలు, పుట్‌పాత్‌లపై బెంచీలను ఏర్పాటు చేస్తామన్నారు. పార్క్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



మందులు లేకుండా బస్తీ దవాఖానాలు వృథా



- **సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమా మహేష్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
బస్తీ దవాఖానాలో మందులు లేకుండా ఉండడం శోచనీయమని, అటువంటి బస్తీ దవాఖాన ఉండడం వృథా అని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఈ ఉమా మహేష్ అన్నారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాస్ నగర్ ఈ సేవ కేంద్రం వద్ద ఉన్న బస్తీ దావఖానను సిపిఐ శ్రేణులతో కలిసి సందర్శించారు. వైద్యురాలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు వైద్యాన్ని ఉచితంగా అందుబాటులో ఉంచడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఢిల్లీ తరహాలో బస్తీ దావఖానలను ఏర్పాటు చేశారని కానీ నేడు ఆ బస్తీ దావఖనలో కనీసం బీపీ, షుగర్ లాంటి వాటికి మందులు కూడా లేవని ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డారు. ప్రజలు, రోగులు నిత్యం మందులు లేవని తిరిగి వెళ్ళిపోతున్నారని ఉన్న మందులు కనీసం పది రోజులకు కూడా సరిపోవట్లేదని, రక్త, బిపి, షుగర్ పరీక్షలు కూడా చెయ్యట్లేదని దానికి సరిపడా సిరంజీలు లేవని డాక్టర్, లాబ్ అసిస్టెంట్ చెపుతున్నారన్నారు. దీని వల్ల ప్రజలకు ఉపయోగమే లేకుండా పోయిందని కావున వైద్య అధికారులు తక్షణమే స్పందించి రోగులకు సరిపడా నాణ్యమైన మందులను సరఫరాచెయ్యాలని, ప్రభుత్వానికి చేతకాకపోతే ప్రజలను మభ్యపెట్టకుండా దవాఖానలను మూసుకోవాలని వ్యాఖ్యానించారు. జిల్లా వైద్యాధికారికి ఫోన్‌లో సంప్రదిస్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని, ఇలాంటి డి.ఎమ్, హెచ్.ఓ వల్ల ప్రజలకు ఉపయోగం లేదని ఇలాగే వ్యవహరిస్తే పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు సదానంద్, సహదేవ్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు చర్లపల్లి రాములు, జైపాల్ రెడ్డి, ప్రజానాట్యమండలి బాబు, స్థానికులు కయ్యుమ్, క్రాంతి, ఇమామ్‌లు పాల్గొన్నారు.

యాదవుల ఐక్యతను ప్రతిబింబిచేవి సదర్ ఉత్సవాలు

- **టీపీసీసీ అధికార ప్రతినిది డా. సత్యం శ్రీరంగం**

నవతెలంగాణ-బాలానగర్
కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్‌లో కొరమ్స్ సదర్ సయ్యాట, మూసాపేట్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సదర్ అనేది యాదవుల ఖాదర్ అని, అందుకే ప్రతీ దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాల సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. యాదవుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు దశాబ్దాలుగా సదర్ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. యాదవుల ఐక్యత, పాడిపంటలు, పశు సంపదను ప్రతి బింబిస్తూ ప్రతీ ఏటా యాదవులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించే సదర్ పండుగ ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆ కృష్ణుని ఆశీస్సులతో యాదవ సోదరులు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పులి శ్రీకాంత్ పటేల్, ఐలయ్య యాదవ్, ఎల్లేష్ యాదవ్, అనిల్ యాదవ్, శేఖర్ గజానంద్, వెంకటేష్ యాదవ్, కర్క పెంటయ్య, ఐఎన్‌టియుసి నాయకులు నరసింహ యాదవ్, మల్లేష్ యాదవ్, గణేష్ యాదవ్, వెంకటేష్ సోదరులు పాల్గొన్నారు.



జనావాసంలోకి జాతీయ పక్షి నెమలి

నవతెలంగాణ - మలక్‌పేట్

అడవులలో తిరుగుతూ జనాలకు అరుదుగా కనిపించే మన జాతీయ పక్షి నెమలి శనివారం మలక్‌పేట్‌లోని ఆజంపురాలో కనిపించింది. నెమలిని చూసిన ఆ ప్రాంత వ్యాపారి మహమ్మద్ అంజాద్ దానిని పట్టుకొని చాదర్ఘాట్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. అరుదుగా కనిపించే పక్షి కావడంతో ఎంతో మంది ఆసక్తితో ఫోన్లలో బంధించారు. ఏ ప్రాంతం నుంచి వచ్చిందోనని ఆ ప్రాంతవాసులు చర్చించుకుంటున్నారు. ఎట్టకేలకు పోలీసులు నెమలిని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు.



1000మీటర్ల పరుగులో ఏడు పతకాలు

కోచ్ వినోద్

నవతెలంగాణ - హయత్‌నగర్

1000మీటర్ల పరుగులో హయత్‌నగర్ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో చదువుతున్న క్రీడాకారులు ఏడు పతకాలను సాధించినట్టు కోచ్ వినోద్ తెలి పారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడు తూ నిజాం కాలేజీలో నిర్వహించిన 34వ దేవేం దర్ యాదవ్ మెమోరియల్ 2024 మెమోరియల్ స్కూలుకు సుధీర్ ఫౌండేషన్ తోడుగా నిలుస్తూ.. రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో పాల్గొనే విధంగా ప్రత్యేక క్రీడా శిక్షణకు కోచ్‌ను నియమించి, శిక్షణ అందిస్తున్నామన్నారు.



గుర్రపు డెక్క తొలగించండి





- ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని మూడు చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను వెంటనే తొలగించాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువులలో గుర్రపు డెక్క పెరిగి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. చెరువు చుట్టుపక్కల కాలనీవాసులు దోమలు వివిధ రకాల క్రిమి కీటకాలతో నానా ఇబ్బందులు పడుతారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు మలేరియా, డెంగ్యూ వంటి వివిధ వ్యాధులతో ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని చందన చెరువు, మంత్రాలు చెరువు, పెద్ద చెరువు వంటి మూడు చెరువుల్లో మురుగు నీరు కలిస్తుందని, ఆ మురుగు నీటిని శుద్ధి చేసేందుకు పరిశుభ్రత యంత్రాన్ని ఏర్పాటుకు చేసేందుకు అధికారులతో మాట్లాడుతున్నట్టు తెలిపారు. చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను తొలగించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేశారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదేవిధంగా ఓపెన్ జిమ్‌లో పాడైన పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వందలాది మంది ప్రజల అవసరాల విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. చెరువులను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మన అందరీపైన ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత, నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దాల భరత్, రమన్, జంగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ వీరు రెడ్డి తదితరులు ఉన్నారు.

సమాజంలో వైద్య వృత్తి గౌరవప్రదమైనది



- ఎమ్మెల్యే బలాల

నవతెలంగాణ-మలక్‌పేట్

సమాజంలో వైద్య వృత్తిలో పని చేసేవారి పట్ల ప్రతీ ఒక్కరం గౌరవప్రదంగా ఉండాలని ఎమ్మెల్యే బలాల అన్నారు. మలక్‌పేట్‌లోని ఏరియా వైద్యశాలలో వైద్యశాల అధికారి ఏం. కరుణాకర్ రావు ఉద్యోగ విరమణ చేశారు. ఈ మేరకు వైద్య సిబ్బంది శనివారం ఎమ్మెల్యేతో కలిసి కరుణాకర్ రావును సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం రోగులకు వైద్య సేవలు అందిస్తూ వారి ఆదరాభిమానాలు పొందుతున్నారని చెప్పారు. కరోనా సమయంలో వైద్య సిబ్బంది చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, వారి సేవలను కొనియాడారు. వైద్య అధికారి ఎం. కరుణాకర్ రావు ఏ వైద్యశాలలో పనిచేసిన అందరితో మంచిగా ఉంటూ అభిమానాన్ని పొందే వారిని చెప్పారు. ఉద్యోగ విరమణ పొందడం బాధేనని, శేష జీవితం సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం వైద్యశాలను సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. కావాల్సిన మందులను అందుబాటులో ఉంచుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్బర్ బాగ్ కార్పొరేటర్ మినహాజుద్దీన్, వైద్యశాల సూపరిటెండెంట్లు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్లో ఘనంగా స్పోర్ట్స్ మీట్





నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ నారాయణ పాఠశాలలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌ను మీర్ పేట్ సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, నారాయణ విద్యాసంస్థల డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి అన్ని రంగాల్లో ప్రావీణ్యం కల్పిస్తూ చదువుతోపాటు క్రీడలను కూడా విద్యార్థులకు నేర్పిస్తామని అన్నారు. నారాయణ విద్యాసంస్థల్లో చదివిన ప్రతి విద్యార్థినీ సంపూర్ణ విద్యార్థిగా తీర్చిదిద్దడమే ఆ సంస్థ యొక్క లక్ష్యం అని చెప్పారు. క్రీడలు ప్రతి విద్యార్థి దశలో ఉత్తమ జీవితం వైపుకు పయనించేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ క్రీడలు కేవలం పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాబ్జి, ఏవో మాధవి, ఏడి రాజేందర్, వైస్ ప్రిన్సిపల్స్ ధరణి, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు

- నారాయణ పాఠశాల జీ.ఎం.గోపాల్ రెడ్డి





నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి సమాజంలో చదువుతో పాటు క్రీడల్లో రాణించే వారికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని నారాయణ పాఠశాల జీ.ఎం.గోపాల్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీరాం కాలనీలో ఉన్న నారాయణ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఎస్.పి.ఎల్. క్రీడా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల జీ.ఎం.గోపాల్ రెడ్డి, ఏ.జీ.ఎం. రవీంద్రబాబులు క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వలన శారీరకంగా, మానసికంగా ఎదుగుదలకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. అంతే కాకుండా విద్య, క్రీడల్లో రాణించిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుంటారని తెలిపారు. అనంతరం ఆర్ అండ్ డి శివరంజని మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాం రవి కుమార్, డీన్ సుభాష్, ఉపాధ్యాయులు స్నేహ, హరిత, పీఈటీ లోకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త







నవతెలంగాణ- నాగోల్

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త విద్యార్థులకు సూచించారు. ప్రో కబడ్డీ క్రీడ జూనియర్స్‌లో తెలంగాణలో గ్రూప్ సి విభాగంలో ఛాంపియన్‌గా నిలిచి..త్వరలో పూణే వేదికగా జరిగే జాతీయస్థాయి ప్రో కబడ్డీ పోటీలకు వెళ్తున్న నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులను చదువులతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడలను గుర్తించి, ప్రోత్సహించినట్లయితే వారు క్రీడాకారులుగా రాణిస్తూ వారు చదివే పాఠశాలకు, వారి ప్రాంతానికి, తల్లీదండ్రులకు మంచి పేరు తేగలుగుతారని అన్నారు. అందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడాకారులకు తన సహకారం ఎల్ల వేళలా ఉంటుందని చెప్పారు. నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో పదికి పది గ్రేడ్ మార్కులు సాధించిన వారికి తాను రూ. 10,000 నగదు, గోల్డ్ మెడల్‌తో సత్కరిస్తానని ప్రకటించారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించి ఆల్ రౌండర్‌గా ఎదగలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కందికంఠి ఖన్నా గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్య నారాయణలు మాట్లాడుతూ.. నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రో కబడ్డీ జూనియర్స్‌లో తెలంగాణ స్థాయిలో ఛాంపియన్‌గా నిలువడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల, పాఠశాల అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు. ప్రో కబడ్డీ జూనియర్స్ ఆడేందుకు విద్యార్థులకు డ్రెస్సులు, ష్ అందించి ప్రోత్సహించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ..నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రో కబడ్డీ జూనియర్స్‌లో విజయం సాధించి జాతీయ స్థాయి పోటీలకు వెళ్తున్నారని తెలిపారు. తర్వాత ప్రో కబడ్డీ జూనియర్స్ క్రీడాకారులకు ధ్రువపత్రాలను అందజేశారు. అదే విధంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీలో స్టేట్ టీంకి సెలక్ట్ అయిన నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సిద్దార్థని సత్కరించారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులను తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ శంకర్ నాయక్, మమతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు శంకర్ నాయక్, మమత, విమల, వెంకటేష్, శ్రీదేవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎన్టీఆర్ నగర్ నీటి కుంటను కాపాడాలి'



నవతెలంగాణ- దిల్‌సుఖ్‌నగర్

ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ నీటి కుంటను కాపాడాలని తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ, తెలంగాణ జన సమితి ప్రతినిధులు శనివారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరూర్ నగర్ మండల రెవెన్యూ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ నీటి కుంట కబ్జాకు గురవుతుందని ఆరోపించారు. సర్వే నెంబర్ 9/1లో మొత్తం 150 ఎకరాల భూమి ఉండగా.. ఈ భూమిలో కొంత నీటి కుంట కూడా ఉందని గుగూల్ సెర్చ్‌లో చూపిస్తుందని తహసీల్దార్‌కు వివరించారు. కొందరు వ్యక్తులు ఇటీవల కాలంలో తమకు చెందిన భూమి అంటూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో తెలంగాణ జన సమితి ఎల్బీనగర్ ఇంచార్జి కె.వి.రంగారెడ్డి, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోరా శ్యాంసుందర్ గౌడ్, మారోజు రామారావు, పోట్లపల్లి నారాయణరావులు తదితరులు ఉన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష



8 మందికి ట్రాఫిక్ డ్యూటీ

నవతెలంగాణ-హయత్‌నగర్

మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని నిత్యం ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా పలువురిలో మార్పు రావడం లేదని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ కొందరికి జైల్ శిక్ష పడుతున్నా మద్యం సేవించి వాహనాలు నడుపుతునే ఉన్నారని చెప్పారు. వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన డ్రంకెన్ డ్రైవ్‌లో మునగానూర్‌కు చెందిన వీరబాబుకు వారం రోజుల పాటు జైల్ శిక్ష, మరో 8 మందికి ట్రాఫిక్ విధులు నిర్వహించాలని హయత్ నగర్ 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ జడ్జి తీర్పు ఇచ్చారని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

'ఆధార్' ఆధారంతో మిస్సింగ్ కేసు ఛేదన



నవతెలంగాణ - నాగోల్

ఏడాది కిందట ఐదుగురు పిల్లలతో అదృశ్యమైన ఓ వ్యక్తిని ఆధార్ కార్డు ఆధారంగా ఛేదించి పట్టుకున్నారు. ఈ ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్‌లో శనివారం చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ ఏ. సూర్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం...నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారంలో నివాసం ఉంటున్న జార్ఖండ్ రాష్ట్రం ధన్బాద్ జిల్లా ప్రాంతానికి చెందిన భోల ప్రసాద్.. బీహార్ రాష్ట్రం మధుబని ప్రాంతానికి చెందిన మాల్టీ దేవిలు ఒకరినొకరు ఇష్టపడి 17 ఏండ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు, నలుగురు కుమారులు ఉన్నారు. చాలీచాలని జీతాలతో పిల్లల పోషణ భారం కావడంతో అప్పుడప్పుడు భార్యాభర్తల మధ్య ఘర్షణలు జరిగేవి. ఈ క్రమంలో గత సంవత్సరం నవంబర్ 8న భార్య భర్తలు ఘర్షణ జరిగింది. దీంతో బోలా ప్రసాద్ భార్యకు చెప్పకుండా బాల్య(16), దీపక్ (12), సూరజ్(10), సునీల్(8), మనిషా(7) పిల్లలతో ఇంటి నుండి వెళ్లిపోయాడు. సాయంకాలం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య మాల్టీ దేవి తన భర్త మరియు ఐదు మంది పిల్లల ఆచూకీ కోసం ఇరుగుపొరుగు వారిని విచారించినా ఫలితం లేకపోవడంతో వెంటనే నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టారు. భోళా ప్రసాద్, మాల్టీ దేవిల వివాహం ప్రేమ వివాహం కావడంతో భర్త బోల ప్రసాద్ వివరాలు పూర్తిగా తెలియకపోవడం వలన పోలీసులు ఎంత ప్రయత్నం చేసినా అతని ఆచుకీ లభించలేదు. ఇటీవల కాలంలో మరోసారి బాధితురాలు ద్వారా ఆధార్ కార్డును తెప్పించుకొని స్టేషన్ ఎస్ఐ వి. రమేష్, క్రైమ్ పీసీలు సుభాష్, సాయిష్‌లకు మిస్సింగ్ కేసును ఛేదించాలని అప్పజేప్పాం. దీంతో వారు ప్రత్యేక చొరవను కనబరిచి ఆధార్ కార్డులో ఉన్న నూతన సెల్ ఫోన్ ద్వారా బోలా ప్రసాదు, తన ఐదు మంది పిల్లలతో నగరంలోని బోయిన్‌పల్లిలో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ప్రసాద్‌తో పాటు ఐదు మంది పిల్లలను పట్టుకొని బాధితురాలు మాల్టీదేవికి అప్పగించినట్లు సీఐ సూర్య నాయక్ తెలిపారు. ఈ కేసును ఛేదించిన ఎస్సై వి. రమేష్, పీసీలు సుభాష్ సాయిష్‌లను అభినందించారు.

డీసీపీ కాంతిలాల్ పాటిల్‌కు సన్మానం



నవతెలంగాణ-చంపాపేట్

హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ కాంతిలాల్ పాటిల్ సుభాష్‌ను శనివారం హైదరాబాద్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ వారు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. డీసీపీని కలిసిన వారిలో హైదరాబాద్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ జనరల్ సెక్రెటరీ ఆల్ జోన్స్ కిషన్ శర్మ, సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఖాజా ఫజిఉద్దీన్, దినేష్, హంజేత్, శ్రీను, అలీ హయత్ ఖాన్, ఎమ్. ఏ రషీద్, సైదాబాద్ ఏసీపీ వెంకన్న నాయక్, సంతోష్ నగర్ ట్రాఫిక్ సీఐ నరసింహా నాయక్, సైదాబాద్ సీఐ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ-హయత్‌నగర్

నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని కోరారు. పైప్ లైన్ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అదేవిధంగా కాలనివాసులకు పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తి అయిన వెంటనే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీసీ రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో జలమండలి మేనేజర్ వాహిని, సూపర్‌వైజర్ బాలు నాయక్, కాలనీవాసులు నర్సింహారావు, యాదగిరి, బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నేరాల నివారణకు సహకరించాలి

- ఇన్‌స్పెక్టర్ ఎం.సుధాకర్

నవతెలంగాణ - బడంగ్‌పేట్

నేరాల నివారణకు మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాన్ షాప్, మెడికల్ అండ్ జనరల్ స్టోర్ యాజమానులతో పాటు ప్రజలు సహకరించాలని బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుధాకర్ అన్నారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో పలు కాలనీల షాపు యజమానులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది షాపు యాజమానులు రాత్రి సమయాలలో నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తూ, సమయపాలన పాటించటం లేదని, అందువలన షాపుల వద్ద యువకులు గొడవలు పడుతున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో కేసులు కూడా నమోదు అవుతున్నాయన్నారు. నేరాల నివారణకు ప్రజలందరూ సహకరించాలన్నారు. మెడికల్ షాపులల్లో డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదన్నారు. నేరాలను అరికట్టడానికి, నేరస్తులను త్వరగా పట్టుకోవటానికి ప్రతి షాపు యాజమాన్యం తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పలు కాలనీల ప్రజలు, షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు.



తొమ్మిది మంది జలమండలి ఉద్యోగులకు పదోన్నతి

నవతెలంగాణ-సిటీబ్యూరో



జలమండలిలో తొమ్మిది మంది ఉద్యోగులకు పదోన్నతి లభించింది. బోర్డులో జనరల్ పర్పస్ ఎంప్లాయి (జీపీఈ)గా పనిచేస్తున్న తొమ్మిది మందికి అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు. వీరిలో ఏడుగురుని అసిస్టెంట్ (ఎఫ్ అండ్ ఏ), ఇద్దరిని అసిస్టెంట్ (పీఅండ్ఏ) విభాగానికి కేటాయించారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్‌రెడ్డి ప్రమోషన్ పొందిన ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేశారు. మరింత ఉత్సాహంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, పీ అండ్ ఏ సీజీఎం అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

4న రాము కవితా

సంపుటి మధురోహలు సమీక్ష

నవతెలంగాణ-కల్చరల్

ఈ నెల 4వ తేదీన ప్రసిద్ధ కవి డాక్టర్ ఎంకె. రాము రచించిన మధురోహలు కవితా సంపుటిపై చర్చా గోష్ఠి ఉంటుందని ప్రముఖ సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు రసమయి తెలిపారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదిక పై జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ ఏళ్లూరి శివా రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. సాహితీ వేత్త డాక్టర్ టి. గౌరీ శంకర్ అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం, నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు, ఆదాయ పన్నుల శాఖ విశ్రాంత కమిషనర్ నరసింహాప్పలు సంపుటిని సమీక్ష చేస్తారని తెలిపారు. అంతకంటే ముందు కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR MEDCHAL–MALKAJGIRI DISTRICT AT: MEDCHAL.
I.A.NO: 62/24 IN I.A.NO: 61/24 IN A.A.C.F.NO: 4 OF 2024

BETWEEN:
M/s.SHRIRAMCHANDRA CHITS PVT LTD.,Rep. by itsOcc: FOREMAN, Sri. P.MANGA RAO, S/O.LATE, P.SUBBAIAH, aged 44yrs, R/O.MALKAJGIRI, HYDERABAD. ....DISPUTANT
AND
T.SASIDHAR RAO &Others ....OPPONENTS

TO,
1.T.Sasidhar Rao, S/o T.Ramchander Rao, age 43yrs, Occ: Business, R/o H.No: 4-85/3, Veera Reddy Colony, Nacharam, Telangana-500 076.
2.Malathi Nagaram, W/o Chandrashekar Nagaram, Age 53yrs Office Address,Occ:Business, M/s. Sri Sai Ram Dharithri Builders, Ventures, Flat No.101, 1st Floor, Above Axis Bank, Peerzadiguda, Boduppal, Hyd. Telangana-500 098. R/o H.No: 5-1-268, Jambagh, Nampally, Hyd, Telangana- 500 012.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,60,971/- the same is posted to Date:12-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
R.RAJENDRA PRASAD B.BHUPESH VARDHAN, P. DAYAKAR, P. RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27. CellNo: 9948664234
COUNSEL FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR MEDCHAL –MALKAJGIRI DISTRICT AT: MEDCHAL.
I.A.NO: 63/24 IN I.A.NO: 60/24 IN A.A.C.F.NO: 3 OF 2024

BETWEEN:
M/s.SHRIRAMCHANDRA CHITS PVT LTD.,Rep. by its Occ: FOREMAN, Sri. P.MANGA RAO, S/O.LATE, P.SUBBAIAH, aged 44yrs R/O. MALKAJGIRI, HYDERABAD. ....DISPUTANT
AND
T.SASIDHAR RAO &Others ....OPPONENTS

TO,
1.T.Sasidhar Rao, S/o T.Ramchander Rao, age 43yrs, Occ: Business, R/o H.No: 4-85/3, Veera Reddy Colony, Nacharam, Telangana-500 076.
2.Malathi Nagaram, W/o Chandrashekar Nagaram, Age 53yrs, Office Address, Occ: Business, M/s. Sri Sai Ram Dharithri Builders, Ventures, Flat No.101, 1st Floor, Above Axis Bank, Peerzadiguda, Boduppal, Hyd. Telangana-500 098. R/o H.No:5-1-268, Jambagh, Nampally Hyd, Telangana- 500 012.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,75,579/- the same is posted to Date:12-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Medchal-Malkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
R.RAJENDRA PRASAD B.BHUPESH VARDHAN, P. DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27. CellNo: 9948664234
COUNSEL FOR DISPUTANT

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE, AT: SANGAREDDY
I.A.No.345 of 2023 IN A.S.No.1of 2018

Between:
Smt.Vanaja and others. ...Petitioners/Appellants
A N D
Ch.Ramchandra Reddy& others. ...Respondents/Respondents

To,
1.Smt.C.Aruna W/o.Late C.Gopal Reddy, Aged 55yrs,Occ:Household
2.Smt.C.Keerthi Reddy D/o.Late C.Gopal Reddy, Aged33 years, Occ: Housewife.
3.C.Sai Kiran Reddy S/o.Late C.Gopal Reddy, Aged 31yrs, Occ: Business. All are R/o. H.No.3-4-512/36, G-1, Ground Floor, Venkatadri Apartment, Barkatpura, Hyderabad.
...Respondents/Respondents No.20 to 22

Whereas, the petitioners/appellants filed a petitionset asaid the abatement vide I.A.No.345of 2023 in A.S.No.1 of 2018 on the file oftheHon'blell Addl. DistrictJudge at Sangareddy against you and others and the said I.A is posted on13-11-2024 for your appearance.
Hence, you are hereby informed to appear before the Hon'blell Addl. District at Sangareddy on 13-11-2024 at 10.30 a.m., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

//By order of the Court//
P.VINOD REDDY
Advocate
Sangareddy District.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT:: HYDERABAD AT: HYDERABAD
O.S.No.5559 OF 2023

BETWEEN:
State Bank of India Retail Assets Central Processing Centre (RACPC) -V, Gunfoundry Branch, At: Abids, Hyderabad. Rep. by its Authorised Officer, ...PLAINTIFF
AND
1)Sri.Nagaram Mallesh, S/o N.Yellaiah, Age:57 Yrs, Occ: Record Assistant, O/o. Nehru Zoological Park, NH-44, Bahadurpura, Hyderabad-500064 & R/o. 2-2-4104, Tilak Nagar, Amberpet, Hyderabad- 500013 ...DEFENDANTS

Take notice that the above-named plaintiff have instituted the above suit against you for recovery of outstanding amount of Rs.5,53,206/- (Rupees Five Lakhs Fifty Three Thousand Two Hundred Six Only) along with interest from the date of suit till the realization together with subsequent interest. You are hereby directed to appear before the Hon'ble VII Junior Civil Judge, City Civil Court Hyderabad at Hyderabad in person or through your counsel on 22.11.2024, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence as per law.

//By order of the Court//
K.JAYARAJ
ADVOCATE

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE Cum III ADDITIONAL METROPOLITAN MAGISTRATE: AT: MALKAJGIRI
O.S.No.856 OF 2022

BETWEEN:
UNION BANK OF INDIA, JAWAHAR NAGAR BRANCH ...PLAINTIFF
AND
M/s.SR FACTORY OUTLET and another ...DEFENDANTS

01.M/s.SR FACTORY OUTLET, Represented by its Proprietor Flat No.406, H.No.6-72/33, Brudavan Colony, Sri Laxmi Nilayam, Balaji Nagar, Jawahar Nagar, Kapral Mandal, SECUNDERABAD-087.
02.Shri KASARAPU SOMI REDDY S/o.Sri Narasimha Reddy Flat No.406, H.No.6-72/33, Brudavan Colony, Sri Laxmi Nilayam, Balaji Nagar, Jawahar Nagar, Kapral Mandal, SECUNDERABAD-087.

The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendants and the matter now posted to 12.11.2024 for your appearance. If you fail to appear before the Honorable Court on 12.11.2024 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
JAYANTH MAKTHAL V.PRAMOD KUMAR and N.SUJATHA ADVOCATES
H.No.1-18-8, Sri Ramnagar Colony Trimulghery Post, Alwal SECUNDERABAD-500 015.
7702399993

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR,MEDCHAL_MALKAJGIRI DISTRICT: AT:MEDCHAL.
AACF.NO: 515 OF 2024

BETWEEN:
M/s. SRI SKANDAGIRI CHITS PRIVATE LIMITED., REP BY ITS, FOREMAN, V.VENKATA SUDHAKAR RAO, S/O. ULLAIAH, AGED ABOUT 44 YRS BRANCH AT: ALWAL Registered Office at # 1-10-170/205, ARUNASREE PARADISE, TEMPLE ALWAL, SECUNDERABAD-T.S. ....DISPUTANT
AND
E.B.SRINIVAS &Others ....OPPONENTS

TO,
1.Edam Boina Srinivas, S/o. E.Yadagiri, Age: 53Yrs, Occ: Business R/o.H.No.3-103, Devaryamjal (PO), Shameerpet (M), Medchal, Malkajgiri 500078.
2.E.S.Uma, W/o.Edam Boina Srinivas Age: 50Yrs, Occ: Business, R/o.H.No.3-103, Devaryamjal (PO), Shameerpet (M), Medchal, Malkajgiri- 500078.
3.B.Bal Reddy, S/o.B.Anji Reddy, Age: 37Yrs, Occ: Business, R/o. Flat No.205, "A" Block, Sri Sai Anuraga, New Town, Thumukunta PO, Shameerpet Mandal, Medchal ,Malkajgiri 500078.
4.J.Srinivas, S/o.J.Pentaiah, Age: 43Yrs, Occ: Business, R/o.H.No.2-94 Devaryamjal (PO), Shameerpet (M), Medchal, Malkajgiri 500078.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs6,94,250/- the same is posted to Date: 12-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Medchal-Malkajgiri District, At:PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
R.RAJENDRA PRASAD B.BHUPESH VARDHAN, P. DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27. CellNo: 9948664234
COUNSEL FOR DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, MEDCHAL_MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL.
AACF.NO: 516 OF 2024

BETWEEN:
M/s. SRI SKANDAGIRI CHITS PRIVATE LIMITED., REP BY ITS, FOREMAN, V.VENKATA SUDHAKAR RAO, S/O. ULLAIAH, AGED ABOUT 44 YEARS BRANCH AT: ALWAL Registered Office at # 1-10-170/205, ARUNASREE PARADISE, TEMPLE ALWAL, SECUNDERABAD-T.S. ....DISPUTANT
AND
T.SHEKHAR REDDY &Others ....OPPONENTS

TO,
1.Tekula Sekhar Reddy, S/o. T.Narasimha Reddy, Age :51yrs, R/o. D.No.G3, Jaya Prime Apartments, Madhura Nagar, Nizampet, Hyderabad 500090. Occ: LDC, R/o. EPFO Office, Near TSRTC Bus Stand Y Junction, Kukatpally, Hyderabad 500072
2.Kolluru Harinarayana Reddy, S/o. K.Thirupal Reddy, Age: 43yrs, R/o. QTR No.61, EPF Staff quarters, Brahmanwadi, Begumpet, Hyderabad 500016. O/o.MTS, Regional Office H.NO.3-4763, Barkatpura Hyderabad 500027
3.Nelaturi Chandra Sehkar Reddy, S/o.N.Rami Reddy, Age:35yrs, R/o. H.NO.9-2, DC Nagar, Moolavaripalle, Koduru, Cuddapah 516228. O/o. Senior Section Supervisor, EPFO, II floor, Near TSRTC Bus stand, Y junction, Kukatpally, Hyderabad 500072.
4.Mavuri Deepak Kumar, S/o. M.Sravan Kumar, Age: Major, R/o. H.No.18-8-434/63/25/4, Tanaji Nagar, Uppuguda, Hyderabad. Occ: LDC O/o.Regional PF Commissioner I, Regional Officer II Floor, Near TSRTC Bus stand Y Junction Kukatpally, Hyderabad 500072.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.4,25,062 /- the same is posted to Date: 12-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
R.RAJENDRA PRASAD B.BHUPESH VARDHAN, P. DAYAKAR, P. RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27. CellNo: 9948664234
COUNSEL FOR DISPUTANT

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE Cum III ADDITIONAL METROPOLITAN MAGISTRATE: AT: MALKAJGIRI
O.S.No.857 OF 2022

BETWEEN:
UNION BANK OF INDIA, JAWAHAR NAGAR BRANCH ...PLAINTIFF
AND
M/s.BABU RAO FOOT WEAR and another ...DEFENDANTS

01.M/s.BABU RAO FOOT WEAR, Represented by its Proprietor H.No.8-5/1, Main Road, Ex-Servicemen Colony, Balaji Nagar, Jawahar Nagar Kapral Mandal, SECUNDERABAD-087,
02.Shri THENNETI SURESH, S/o.Sri Babu H.No.8-5/1, Main Road, Ex-Servicemen Colony, Balaji Nagar, Jawahar Nagar Kapral Mandal, SECUNDERABAD-037.

The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendants and the matter now posted to 12.11.2024 for your appearance. If you fail to appear before the Honorable Court on 12.11.2024 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
JAYANTH MAKTHAL V.PRAMOD KUMAR and N.SUJATHA ADVOCATES
H.No.1-18-8, Sri Ramnagar Colony Trimulghery Post, Alwal SECUNDERABAD-500 015.
7702399993

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE, AT: SANGAREDDY
I.A.No.346 of 2023 IN A.S.No.1of 2018

Between:
Smt.Vanaja and others ...Petitioners/Appellants
A N D
Ch.Ramchandra Reddy& others. ...Respondents/Respondents

To,
1.Smt.C.Aruna W/o.Late C.Gopal Reddy, Aged 55 years,Occ: Household.
2.Smt.C.Keerthi Reddy D/o.Late C.Gopal Reddy, aged about 33yrs, Occ: Housewife.
3.C.Sai Kiran Reddy S/o.Late C.Gopal Reddy, Aged 31yrs, Occ: Business. All are R/o. H.No.3-4-512/36, G-1, Ground Floor, Venkatadri Apartment Barkatpura, Hyderabad.
...Respondents/Respondents No.20 to 22

Whereas, the petitioners/appellants filed a petition Legal heirs of R8 inI.A.No.346of 2023 in A.S.No.1 of 2018 on the file of theHon'blell Addl. DistrictJudge at Sangareddy against you and others and the said I.A posted on13-11-2024 for your appearance.
Hence, you are hereby informed to appear before the Hon'blell Addl. District at Sangareddy on 13-11-2024 at 10:30 AM., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

//By order of the Court//
P.VINOD REDDY
Advocate
Sangareddy District

IN THE COURT OF THE HON'BL VIth JR. CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
OS.No.2999 OF 2024

Between :
State Bank of India Small & Medium Enterprises Centre (SMEC) Rep.by its Manager ...Plaintiff
And
M/s.S.Bhaskar Kirana General Stores Rep.by its Prop.Sambu Kishore Kumar ...Defendant

To
M/s.S.Bhaskar Kirana General Stores Rep.by its Prop.Sambu Kishore Kumar R/o.D.No.13-3-104 8/28, Indra Nagar, Jiyaguda, Hyderabad-500006.

NOTICE

The abovenamed plaintiff filed suit for Money Recovery against you for Rs.3,11,986/- (Rupees Three Lakhs Eleven Thousand Nine Hundred and Eighty Six only) before the Hon'ble VIth Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad. The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to 08-11-2024 for your appearance. You have to appear before Hon'ble VIth Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad. at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

//By order of the Hon'ble Hon'ble VIth Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad//
M.P. SANJAY
Advocate for the Plaintiff
H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderabad-500 009
Ph : 040-29558473,
Cell : 8885625424

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, MEDCHAL_MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL.
AACF.NO: 511 OF 2024

BETWEEN:
M/s. SRI SKANDAGIRI CHITS PRIVATE LIMITED., REP BY ITS, FOREMAN, V.VENKATA SUDHAKAR RAO, S/O.ULLAIAH, AGED ABOUT 44 YRS BRANCH AT: ALWAL Registered Office at # 1-10-170/205, ARUNASREE PARADISE, TEMPLE ALWAL, SECUNDERABAD-T.S. ....DISPUTANT
AND
RAGAM KRISHNA MOHAN &Others ....OPPONENTS

TO,
1.Ragam Krishna Mohan, S/o. R.Pentaiah, Aged about 43yrs, Occ; Sr Excutive, O/o.NCUBATE, India Service P Ltd, Hyderabad, R/o. H.No. 8-1-11/4, Shanthinikethan Colony, Old Bowenpally, Secunderabad 500011.
2.Muthyam Venkatesh, S/o.M.Rajaiah Aged about 41yrs, Occ; Collection Manager, O/o. INDOW Credit P Ltd, Hyderabad, R/o. H.No.8-4-54/1, Vallabh Nagar, Old Bowenpally, Secunderabad.
3.D.Satish Kumar, S/o. D.Venkateshwar Rao, Age Major, Occ: Business, R/o.Fresh Mandi, Old Bowenpally, Market Lane, Near Corporation Bank, Secunderabad, .

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 2,45,250 /- the same is posted to Date: 12-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At:PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
R.RAJENDRA PRASAD B.BHUPESH VARDHAN, P. DAYAKAR, P. RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27. CellNo: 9948664234
COUNSEL FOR DISPUTANT

IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT:L.B.NAGAR
IA.NO.1542 OF 2019
O.S.No.636 of 2019

BETWEEN:
ADIMULAM PANDU & another ...Petitioners/Plaintiffs
AND
GANGANI CHINNA MAISAIAH & others ...Respondents/Defendants

TO
Respondent No.10.
Mr Mukesh Agarwal S/o Ratanlal Agarwal Aged about 40 years Occup Business R/o 10-3-3/28 East Marredpally Secunderabad
Respondent NO.11
Mrs Komal Agarwal W/o Mukesh Agarwal Aged about 38 years Occup House Wife R/o 10-3-3/28 East Marredpally Secunderabad

That the above named petitioners had filed the above IA.NO.1542 of 2019 U/O Order 1 Rule 10 (2) R/w Sec 151 CPC to implead you as defendants in the suit OS.NO.636 of 2019 and the notices sent to you in ordinary way could not be served upon you. That the Hon'ble Court ordered substituted service of notices on both of you through publication in news paper and posted the case on 27-11-2024 for your appearence. Hence take notice of the same and appear before the above said court on 27-11-2024 at 10:30AM. That on your failure to appear the matter would be decided in your absence.

//BY ORDER OF THE COURT//
GURUVULA MADHUSUDAN SHASHIDHAR VASAVI ADVOCATES
PLOT NO.35 H.NO.8-3-315/18 Maruthinagar Srinagar Colony Hyderabad 500 045
914079629203- 98480 95939

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD
TROP No. 87 of 2024

Between:
Gantaji Bharathi Bai & others ...Petitioners
And
Gantaji Radha Bai @ Awar Varalakshmi & others ...Respondents

To,
R6.The Sub Registrar, SRO Doodhbowli, Hyderabad
R7.Yashin, S/o. Adbullah Aged Major Occ: Business, R/o.H.No. 15-7-498, Begum Bazar, Hyd

The defendant may please take notice that the above TROP against the respondents and the above OP is posted on 27-11-2024 at 10:30 A.M. for your appearance. You may appear in person or through pleader duly instructed, failing which, the proceedings shall proceed ex-parte.

// By order of the Hon'ble Court//
D.SRINIVAS RAO, Advocate,
17-1-391/T/235, Saraswathi Nagar, Saidabad, Hyderabad – 59
Cell: 9959074891

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURTS, AT:HYDERABAD
I.A.No.5380 of 2024 In A.S.Sr.No.19498 of 2024

Between:
M.Sai Kumar ...Petitioner/Appellant
AND
Smt.Amrutha Bai and others ...Respondents/Respondents

To.
1)(Respondent No.1) Smt.M.Amrutha Bai, D/o.Late. M.Eashwaraiah, W/o. P.Mukesh, Aged about 70yrs, Occ:Household, R/o.H.No.11-3-454, New Ashok Nagar, Parsigutta, Hyderabad, T.S.
2)(Respondent No.3) Smt. M.Prabhavathi, D/o.Late. M.Eashwaraiah, W/o.J.Surender, Aged about 50yrs, Occ:Household, R/o.H.No.2-1-543, Nallakunta, Hyderabad, T.S.
3)(Respondent No.4) Smt. M.Tirumala, D/o.Late. M.Eashwaraiah, W/o.J.Ravinder, aged about 47yrs, Occ:Household, R/o.H.No.13-6-269/3, Jaffarguda, Karwan, Hyderabad, T.S.

NOTICE

Please take Notice that the above I. A.No.5380 of 2024 in A.S. Sr. No. 19498 of 2024 filed by the Petitioner/Appellant under section 5 of limitation Act, for the relief to condone the delay of 1 day, so as to register my appeal against the Judgment and Decree in O. S. No. 1756 of 2019 passed by Hon'ble XVII Additional Senior Civil Judge, City Civil Courts, at Hyderabad is stand posted to 20-11-2024 at 10.30 am before the Honorable CHIEF JUDGE, CITY CIVIL COURTS, at Hyderabad, for your appearance and disposal. Failing to appear on the said appointed day and time the matter would be proceeded as per law.

(BY ORDER OF THE HONOURABLE COURT)
CHAND PASHA
Advocates
Office: 3-5-854/1, Behind Petrol Pump, Hyderguda, Hyderabad, T.S. Cell.NO: 9246554205

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, MEDCHAL_ MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL.
AACF.NO: 510 OF 2024

BETWEEN:
M/s. SRI SKANDAGIRI CHITS PRIVATE LIMITED., REP BY ITS, FOREMAN, V.VENKATA SUDHAKAR RAO S/O. ULLAIAH, AGED ABOUT 44YRS BRANCH AT: ALWAL Registered Office at # 1-10-170/205, ARUNASREE PARADISE, TEMPLE ALWAL, SECUNDERABAD-T.S. ....DISPUTANT
AND
JANGAM SRILATHA &Others ....OPPONENTS

TO,
1.JANGAM SRILATHA, W/O. JANGAM ANIL KUMAR, AGED ABOUT 50 YEARS, OCC; HOUSE WIFE, R/O. FLAT NO.507, IRIS BLOCK ARK HOMES, TURKAPALLY VILLAGE, BOLLARUM-500010.
2.KURAPATI MANGA RAJU, S/O. K.L.N.RAJU, AGED ABOUT 54 YRS, OCC; BUSINESS, R/O.FLAT NO.501 IRIS BLOCK ARK HOMES, TURKAPALLY VILLAGE, BOLLARUM 500010.
3.DUNNA MADHU, S/O.LATE DUNNA CHANDRAIAH,AGED ABOUT 53 YRS, OCC; PRIVATE EMPLOYEE, R/O.FLAT NO.505, IRIS BLOCK ARK HOMES, TURKAPALLY VILLAGE, BOLLARUM500010.
4.JANGAM SURESH KUMAR, S/O. NARSIMHA SWAMY, AGED ABOUT 48 YRS, OCC; PRIVATE EMPLOYEE R/O.1-7-1/151 & 152/201, PRITHVIKA RESIDENCY ALWAL, SECUNDERABAD.
5.JANAGAM ANIL KUMAR, S/O. LATE J.NARSIMHA SWAMY, AGED ABOUT 56 YRS, OCC; BUSINESS, R/O.FLAT NO.507, IRIS BLOCK ARK HOMES, TURKAPALLY VILLAGE, BOLLARUM500010.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.2,97,500/- the same is posted to Date: 12-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Medchal-Malkajgiri District, At:PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
R.RAJENDRA PRASAD B. BHUPESH VARDHAN, P. DAYAKAR, P.RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27. CellNo: 9948664234
COUNSEL FOR DISPUTANT

IN THE COURT OF THE CHIEF JUDGE. CITY CIVIL COURTS AT: HYDERABAD
I.A.NO.3582 of 2024 In A.S.S.R.No.13659 of 2024

Between:
K.Srinivasa Rao ...Petitioner/Appellant.
And
Arudala Govinda Rao ...Respondent/Respondent.

NOTICE

To
Arudhala Govinda Rao, S/o. Rama Rao R/o.H.No.3-6-201, Makhdoom Bhavan, Himayathnagar, Hyd

NOTICE

Please take notice the above petitioner/appellant filed appeal against you and challenging the O.S.3070/2019 on the file of X Junior civil judge, ccc, Hyderabad. The IA. I.A.NO.3582 of 2024 is posted for your appearance and reply on 19-11-2024 at. 10.30 am. The said case is coming before Hon'ble Chief Judge, C.C.C. At Hyderabad. Take notice that in default of appearance on the said day, the case will be heard and determined in your absence.

(Notice as per the orders of the court)
Counsel for the Petitioner
D.Siva Rama Prasad
Advocate
Plot No: 9, APAU Colony Asmangadh/Hyderabad-60
Mobile No: 9440 615947

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, MEDCHAL_MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL.
AACF.NO: 514 OF 2024

BETWEEN:
M/s. SRI SKANDAGIRI CHITS PRIVATE LIMITED., REP BY ITS, FOREMAN, V.VENKATA SUDHAKAR RAO, S/O. ULLAIAH, AGED ABOUT 44 YRS BRANCH AT: ALWAL Registered Office at # 1-10-170/205, ARUNASREE PARADISE, TEMPLE ALWAL, SECUNDERABAD-T.S. ....DISPUTANT
AND
PINGALI VENKATA RAMI REDDY &Others ....OPPONENTSTO,

1.Pingali Venkata Rami Reddy, S/o. P.Veera Reddy, Age: 43yrs, H.No.101 Ganesh Towers, Quthubullapur, Hyderabad 500055. R/o.M/S.Vision IT PRO Pro: P.Venkata Rami Reddy, H.No.401, Prashantiram Towers, NR Saradi Studio Home, Ameerpet, Hyderabad 500073.
2.Komirisetti Lingaiah, S/o. K.Jagannadam, Age: 42yrs, R/o.SF No.367, Kuda, Kuda Road, Suryapet district. Occ:Secondary Grade Teacher, O/o.Secondary Education Secretariate department Jaji Reddy Gudem.
3.Ramistty Jojeshwara Rao, S/o. R.Pichaiah, age: 47yrs, R/o.19-26/1, Gandhi Center, Nandigama 521185. Occ:.Secondary Grade Teacher, O/o. Secondary Education Secretariate Department Jaji Reddy Gudem.
4.Mallidi Thimothi, S/o.M.Subba Rao, Age: 55yrs, R/o.C.48/13, Lab Quarters, DRDO Township, Kanchanbagh, Hyderabad 500058. Occ:Technical Officer, R/o.DRDO, Ministry of Defence, Kanchanbagh, Hyderabad.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs 8,48,500 /- the same is posted to Date: 12-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At:PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
R.RAJENDRA PRASAD B.BHUPESH VARDHAN, P. DAYAKAR, P. RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27. CellNo: 9948664234
COUNSEL FOR DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, MEDCHAL_MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL.
AACF.NO: 513 OF 2024

BETWEEN:
M/s. SRI SKANDAGIRI CHITS PRIVATE LIMITED., REP BY ITS, FOREMAN, V.VENKATA SUDHAKAR RAO, S/O. ULLAIAH, AGED ABOUT 44 YRS BRANCH AT: ALWAL Registered Office at # 1-10-170/205, ARUNASREE PARADISE, TEMPLE ALWAL, SECUNDERABAD-T.S. ....DISPUTANT
AND
JANGAM ANIL KUMAR, &Others ....OPPONENTS

TO,
1.JANGAM ANIL KUMAR, S/O. J.NARSIMHA SWAMY, AGED ABOUT 56 YRS, OCC; BUSINESS, R/O.FLAT NO.507, IRIS BLOCK ARK HOMES, TURKAPALLY VILLAGE, BOLLARUM-500010.
2.KURAPATI MANGA RAJU, S/O. K.L.N.RAJU, AGED ABOUT 54 YRS, OCC; BUSINESS, O/O. SRI RAGHAVENDRA BOOKS SHOP, BRAHMANWADI, BEGUMPET, HYDERABAD, R/O. FLAT NO.501, IRIS BLOCK ARK HOMES, TURKAPALLY VILLAGE, BOLLARUM-500010.
3.DUNNA MADHU, S/O.LATE DUNNA CHANDRAIAH, AGED ABOUT 53YRS, OCCC; BUSINESS, R/O.FLAT NO.505, IRIS BLOCK ARK HOMES, TURKAPALLY VILLAGE, BOLLARUM-500010.
4.SHAIK ZAVEED PASH, S/O. SHAIK MAHABOOB, AGED ABOUT 40YRS, OCC; BUSINESS, R/O. H.NO.1-8-160/86, RAJIVNAGAR COLONY, TEMPLE ALWAL, SECUNDERABAD.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs94,000/- the same is posted to Date: 12-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At:PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
R.RAJENDRA PRASAD B.BHUPESH VARDHAN, P. DAYAKAR, P. RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27. CellNo: 9948664234
COUNSEL FOR DISPUTANT

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE Cum II ADDITIONAL METROPOLITAN MAGISTRATE: AT: MALKAJGIRI
O.S.No.852 OF 2022

BETWEEN:
UNION BANK OF INDIA, JAWAHAR NAGAR BRANCH ...PLAINTIFF
AND
M/s.SRIRIKED FASHION and another ....DEFENDANTS

01.M/s.SRIRIKVED FASHION, Represented by its Proprietor A-20 8, Matrix Majestics, Shaili Gardens DYR Function Hall, Yapral, SECUNDERABAD-500 087.
02.Smt PARAMITA SEN GUPTA, W/o.Sri Mrinal Sen Gupta A-208, Matrix Majestics, Shaili Gardens, DYR Function Hall, Yapral, SECUNDERABAD-500 087.

The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendants and the matter now posted to 19.11.2024 for your appearance. If you fail to appear before the Honorable Court on 19.11.2024 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
JAYANTH MAKTHAL V.PRAMOD KUMAR and N.SUJATHA ADVOCATES
H.No.1-18-8, Sri Ramnagar Colony Trimulghery Post, Alwal SECUNDERABAD-500 015.
7702399993

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE, AT: SANGAREDDY
I.A.No.349 of 2023 IN A.S.No.2of 2018

Between:
Smt.Ch.Renuka. ...Petitioner/Appellant
A N D
Ch.Ramchandra Reddyand others. ...Respondents/Respondents

To,
1.Smt.C.Aruna W/o.Late C.Gopal Reddy, Aged 55yrs, Occ:Household.
2.Smt.C.Keerthi Reddy D/o.Late C.Gopal Reddy, Aged 33 years, Occ:Housewife.
3.C.Sai Kiran Reddy S/o.Late C.Gopal Reddy, Aged 31yrs,Occ: Business. All are R/o. H.No.3-4-51 2/36, G-1, Ground Floor, Venkatadri Apartment, Barkatpura, Hyderabad.
...Respondents/Respondents No.22 to 24

Whereas, the petitioners/appellants filed a petition Legal heirs of R8 in petition vide I.A.No.349of 2023 in A.S.No.2 of 2018 on the file of the Hon'blell Addl.DistrictJudge at Sangareddy against you and others and the said I.A is posted on13-11-2024 for your appearance.
Hence, you are hereby informed to appear before the Hon'blell Addl. District at Sangareddy on 13-11-2024 at 10.30 AM., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

// By order of the Court //
P.VINOD REDDY
Advocate
Sangareddy District.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, MEDCHAL_MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL.
AACF.NO: 517 OF 2024

BETWEEN:
M/s. SRI SKANDAGIRI CHITS PRIVATE LIMITED., REP BY ITS, FOREMAN, V.VENKATA SUDHAKAR RAO, S/O.ULLAIAH, AGED ABOUT 44 YRS BRANCH AT: ALWAL Registered Office at # 1-10-170/205, ARUNASREE PARADISE, TEMPLE ALWAL, SECUNDERABAD-T.S. ....DISPUTANT
AND
UTUKURU NARENDER KUMAR REDDY &Others ....OPPONENTS

TO,
1.Utukuru Narender Kumar Reddy, S/o.U.Nagamuni Reddy, Age 37 yrs, Occ: Business, R/o.Plot no.24 and 25 Flat No.501, Kothari, B.V.Residency, Dwaraka Nagar, Dammaiguda, Keesara Mandal, Hyderabad, Occ: Lift Operator, Emp.No.7003, Card No. 937, O/o.P.F.Regional Office Barkathpura, Hyderabad.
2.K.Harinarayana Reddy, S/o. K.Tirupal Reddy, Age: 44Yrs, R/o. Q.No.61, Brahmaliwadi, Begumpet, Hyderabad 500016, Occ: MTS EMPIDKK010680115191205, Card No.EPFO/ZO(TS)HYD/14, NAC, Campus, Cybarabad, Kothguda Post, Hyderabad.
3.A.S.Venkat Rao, Age: 44yrs, R/o. H.No.35-41, Plot NO.51, G-1, Gayatri Apartments, Sapthagiri Colony, Neredmet X road, Sanikpuri, Hyderabad 500094, Occ: Electrician, Emp.No.6024, Card No.1230, O/o. Regional Office Barkathpura, Hyd
4.U.Nagesh,S/o.U.Kistaiah, Age: 46yrs, R/o.Plot no.24 and 25, Flat No.502, Kothari, B.V.Residency, Dwaraka Nagar, Dammaiguda, Keesara Mandal, Hyderabad, Occ: cook, Emp. No.7008, Card No. 956, O/o. E.P.F.O. Regional Office Barkathpura, Hyderabad.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs2,80,500 /- the same is posted to Date: 12-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
R.RAJENDRA PRASAD B.BHUPESH VARDHAN, P. DAYAKAR, P. RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27. CellNo: 9948664234
COUNSEL FOR DISPUTANT

IN THE COURT OF THE HON'BL VIth JR. CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.3001 OF 2024

Between :
State Bank of India Small & Medium Enterprises Centre (SMEC) Rep.by its Manager ...Plaintiff
And
Syed Moinuddin ...Defendant

To
Syed Moinuddin, S/o Syed Habeeb Uddin, D.No: 17-1-30/46/4 Ramchandra Nagar, Edi Bazar, Charminar, Saidabad, Hyderabad – 500059.

NOTICE

The abovenamed plaintiff filed suit for Money Recovery against you for Rs. 4,05,790/- (Rupees Four Lakhs Five Thousand Seven Hundred and Ninety Only) before the Hon'ble VIth Jr.Civil Judge, City Civil Courts, at Hyderabad. The Hon'ble Court has directed notice against you through paper publication and the matter is posted to 08-11-2024 for your appearance. You have to appear before Hon'ble VIth Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad. at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and you are set ex-parte.

//By order of the Hon'ble Hon'ble VIth Jr. Civil Judge, City Civil Courts, at Hyderabad//
M.P. SANJAY
Advocate for the Plaintiff
H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderabad – 500 009
Ph : 040-29558473,
Cell : 8885625424

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE, AT: SANGAREDDY
I.A.No.348 of 2023 IN A.S.No.2of 2018

Between:
Smt.Ch.Renuka. ...Petitioner/Appellant
A N D
Ch.Ramchandra Reddy& others. ...Respondents/Respondents

To,
1.Smt.C.Aruna W/o.Late C.Gopal Reddy, Aged 55 yrs, Occ: Household.
2.Smt.C.Keerthi Reddy D/o.Late C.Gopal Reddy, Aged 33 yrs, Occ: Housewife.
3.C.Sai Kiran Reddy S/o. Late C.Gopal Reddy, Aged 31 yrs,Occ: Business. All are R/o. H.No.3-4-51 2/36, G-1, Ground Floor, Venkatadri Apartment, Barkatpura, Hyderabad.
...Respondents/Respondents No.22 to 24

Whereas, the petitioners/appellants filed theset said abetment petition vide I.A.No.348of 2023 in A.S.No.2 of 2018 on the file of the Hon'blell Addl. DistrictJudge at Sangareddy against you and others and the said I.A is now stands posted to13-11-2024 for your appearance.
Hence, you are hereby informed to appear before the Hon'blell Addl. District at Sangareddy on 13-11-2024 at 10.30 AM., either in person or though counsel, failing which, the matter will be decided ex-parte as per law.

//By order of the Court//
P.VINOD REDDY
Advocate
Sangareddy District

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, MEDCHAL_MALKAJGIRI DISTRICT: AT: MEDCHAL.
AACF.NO: 512 OF 2024

BETWEEN:
M/s.SRI SKANDAGIRI CHITS PRIVATE LIMITED., REP BY ITS, FOREMAN, V.VENKATA SUDHAKAR RAO, S/O.ULLAIAH, AGED ABOUT 44 YRS BRANCH AT: ALWAL Registered Office at # 1-10-170/205, ARUNASREE PARADISE, TEMPLE ALWAL, SECUNDERABAD-T.S. ....DISPUTANT
AND
T.SHEKHAR REDDY &Others ....OPPONENTS

TO,
1.Tekula Shekhar Reddy, S/o.(Late) T.Narasimha Reddy, Age: 51yrs, R/o. D.NO.G-3, Sri Jaya Prime Apartment, Madhura Nagar, Nizampet, Hyderabad. Occ:.LDC, O/o.The Regional Commissioner I Office, II Floor, Near TSRTC Bus stand, Kukatpally Y Junction, Kukatpally Hyderabad 500072.
2.Kummari Mahesh Kumar S/o. Late.K.Suryanarayana, Age: 31yrs, R/o.Qr.No.58, EPF Staff Quarters, Brahmanwadi, Begumpet, Hyderabad 500016. Occ:MTS O/o.EPFO, Regional Office, 3-4-763, Barkatpura, Hyderabad 500027.
3.Ravarthi Raghunath, S/o. R.Pochaiah, Age:56yrs, R/o.Qr.No.58 EPF Staff Quarters, Brahmanwadi, Begumpet, Hyderabad, Occ: LDC-EM /W, O/o.MTS. Regional Office, Barkatpura, Hyderabad 500027.
4.Mohd.Bin Ahmed, S/o.Mohd Bin Mehmood, Age: 41yrs, R/o H.No.18-1 1767/54/13, Salala, Chandrayana gutta, Bandlaguda, Keshevgiri, Hyderabad 500005. Occ: Employee, O/o.MTS. Regional Office, Barkatpura, Hyderabad 500027.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.5,03,172 /- the same is posted to Date:12-11-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator, Medchal-Malkajgiri District, At: PBS Kaparthi Towers, Reliance Fresh Supermarket Upstairs, 2nd Floor, Beside Venkateshwara Theatre, Medchal., at 11-00 AM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
R.RAJENDRA PRASAD B.BHUPESH VARDHAN, P. DAYAKAR, P. RAGHAVENDER, Advocates,
Flat.No.101, 1st Floor, Harizon Sree Rama Enclave, Kachiguda, Hyd-27. CellNo: 9948664234
COUNSEL FOR DISPUTANT

7

నవతెలంగాణ

ఎల్బీనగర్ - మహేశ్వరం - చార్మినార్

ఆదివారం | నవంబర్ 03, 2024 | www.navatelangana.com



దీపావళి పండుగ సందర్భంగా చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్, సుబ్బురు సందీప్ కుమార్‌లు శనివారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ పార్లమెంట్ సభ్యులు, ఎల్బీనగర్ ఇంచార్జి మధుయాష్కి గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధుయాష్కీ గౌడ్‌ను శాలువాతో సన్మానించారు.

నవతెలంగాణ - చంపాపేట్

సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న నేతలు









నవతెలంగాణ-నాగోల్

నాగోల్ యాదవ సంఘం, నాగోల్ కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్, చింతల కిరణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీ మధు యాష్కీగౌడ్, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సదరు సమ్మేళనం యాదవుల ఐక్యత, పాడిపంటలు, పశువు సంపదను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ గుప్త, యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనం సంబురంగా, వైభవంగా, ఉత్సవ భరితంగా సాగింది. దున్నపోతుల సయ్యాటలు అందర్నీ ఆకర్షింపజేశాయి. యాదవుల చరిత్ర ఉట్టిపడేలా దున్నపోతులను అందంగా అలంకరించి అందర్నీ అలరించే విధంగా ఆటలాడించారు. ఈ సందర్భంగా అఖిలభారత యాదవ సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు గొల్ల కురుమల చరిత్ర ఎంతో ఘనమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం నాయకులు, ప్రముఖులు, కార్పొరేటర్లు, స్థానిక వివిధ పార్టీల నాయకులు, గొల్ల కురుమలు, యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్‌కు అభినందనలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి.వెంకట్రాంను మున్సిపల్ కార్యాలయంలో శనివారం జల్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు పల్లపు శంకర్, షేక్ పమీద అఫ్జల్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి.. ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి, అదేవిధంగా శానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కమిషనర్‌ను కోరారు. ముఖ్యంగా వాది హే ముస్తాఫా కాలనీ, శ్రీరాం కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

చంపాపేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ - చంపాపేట్

చంపాపేట్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి అన్నారు. సాగర్ రోడ్డు శ్రీనిధి కాలనీలో రూ.40 వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు కాలనీ ప్రతినిధులు, అధికారులతో కలసి కార్పొరేటర్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో 27 అడుగుల రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. పనులు చేపట్టే క్రమంలో కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. దశల వారీగా నిధులు కేటాయించి.. ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. కాలనీల్లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ వాసులు కార్పొరేటర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు చంద్రమోహన్ రెడ్డి, జగన్మోహన్ రావు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి.. పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాదర్‌గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ చిగిరింత పెద్ద నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు కళ్లెం ఎల్లారెడ్డి, వెంకటాపూర్ మాజీ ఉప సర్పంచ్ పోరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిమ్మని గిరీష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



మతి స్థిమితం లేని మహిళ అదృశ్యం

నవతెలంగాణ - చంపాపేట్

మతి స్థిమితం లేని మహిళ అదృశ్యమైంది. మాదన్నపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పరపల్లి అత్తాపూర్‌కు చెందిన హసీనా బేగంకు 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మతిస్థిమితం లేకపోవడంతో పదేండ్లుగా అత్తాపూర్‌లోని తల్లీదండ్రుల వద్ద ఉంటున్నది. చంచల్గూడ నర్సింగ్హోంకు చికిత్స కోసం తల్లి సోమవారం తీసుకువచ్చింది. వైద్యపరీక్షల అనంతరం హసీనాను కూర్చోబెట్టి తల్లి డాక్టర్ క్యాబిన్‌లోకి వెళ్లింది. కొద్దిసేపటికి వచ్చిచూడగా కూతురు కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికింది. ఫలితం లేకపోవడంతో వెంటనే మాదన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

హయత్‌నగర్‌లో చైన్ స్నాచింగ్

నవతెలంగాణ-హాయత్ నగర్

గీత కార్మికుడి మెడలో నుండి బంగారం చైన్‌ను లాక్కెల్లిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని కోహెడ గ్రామంలో నివాసం ఉంటున్న తాటిచెట్టు భిక్షపతి. పెద్ద అంబర్ పేట నుండి కోహెడకు వెళ్లే దారిలో నారాయణ కాలేజ్‌కు వెదురుగా కల్లు అమ్ముకుని జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగా శనివారం అక్కడ కూర్చొని కల్లు అమ్ముతుండగా.. ఒక గుర్తు తెలియని వ్యక్తి భిక్షపతి వద్దకు వచ్చి కల్లు ధర అడిగి అతని కళ్ళలో కారం చల్లి అతని మెడలో ఉన్న ఒకటిన్నర తులం బంగారు చైన్ లాక్కుని అక్కడి నుంచి పరారయ్యాడు. వెంటనే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

- టీఎన్జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్, ముజీబ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ప్రతి సమస్యనూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు, ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ అన్నారు. టీఎన్జీవో పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని 38 మందితో శనివారం హైదరాబాద్‌లో ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎస్ అశోక్, పరిశీలకులుగా కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గం తప్పకుండా ఉద్యోగుల ఆకాంక్షల మేరకు పనిచేయాలని కోరారు. భవిష్యత్‌లో ప్రభుత్వంతో చర్చలు జరిపి అన్ని సమస్యలకూ పరిష్కారం చూపిస్తామనీ, ఎవరూ ఆందోళన చెందొద్దని సూచించారు. గ్రామ స్థాయిలో ఎదుర్కొంటున్న అన్ని సమస్యలూ తమకు తెలుసనీ, పంచాయతీ కార్యదర్శులు వృత్తి బాధ్యతలో తలమునకలు అవుతున్నారని వివరించారు. వారు ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామనీ, పంచాయతీలను జనాభా ప్రాతిపదికన ఒకటి, రెండు, మూడు, నాలుగు గ్రేడ్‌లుగా విభజించి పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలనీ, పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. టీఎన్జీవో పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎస్ బలరాం, కార్యదర్శి పి వెంకట రమణతోపాటు టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షులు శ్రీకాంత్, నాగర్‌కర్నూల్ అధ్యక్షులు భవాండ్ల వెంకటేశ్, మహబూబ్‌నగర్ అధ్యక్షులు రాజీవ్, ములుగు అధ్యక్షులు పోలు రాజు, నాయకులు కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజ్‌కుమార్, కురది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ, అన్సార్ జ్యువెలర్స్ గ్రాండ్ లక్కీడ్రా



హైదరాబాద్: కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జువెలరీ, అన్సార్ జ్యువెలర్స్ భాగస్వామ్యంతో, నంద్యాలలోని సౌజన్య కన్వెన్షన్ హాల్లో గ్రాండ్ కిస్నా లక్కీ డ్రా కార్యక్రమంను నిర్వహించింది. అదృష్టవంతులైన విజేతగా మహమ్మద్ రఫీ ఎంపిక చేయబడ్డారు. సరికొత్త కారును ఇంటికి నడుపుకుంటూ వెళ్లారు. తమ నమ్మకమైన వినియోగదారులకు మరపురాని మార్గాల్లో ఆనంద పరచటంలో కిస్నా నిబద్ధతను ఇది వెల్లడించింది. కిన్ని అబ్ కి బార్ ఆప్ కేలియే షాప్ అండ్ విన్ ఎ కార్ ప్రచారం వినియోగదారులకు 100కి పైగా కార్ల నుండి గెలుచుకునే అవకాశాన్ని అందిస్తుంది. లక్కీ డ్రా పోటీలో పాల్గొనడానికి వినియోగదారులు రూ. 20,000 లేదా అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్, ప్లాటినం లేదా సాలిటైర్ ఆభరణాలను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. హరికృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఎండి ఘనశ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ, కిస్నాలో మేము చేసే ప్రతి పనిలోనూ మా వినియోగదారులు కీలకంగా ఉన్నారన్నారు. అన్సార్ జ్యువెలర్స్‌తో కలిసి చేసిన ఈ కార్యక్రమం మా వినియోగదారుల మా పట్ల చూపుతున్న విధేయత మరియు నమ్మకానికి ఒక వేడుక. కిస్నా వద్ద, మా లక్ష్యం, ఆభరణాలను సృష్టించడం కంటే ఎక్కువగా ఉంటుందిబీ మేము ప్రతి వినియోగదారు జీవితంలో ఆనందం మరియు పరిపూర్ణతను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. షాప్ & విన్ ఎ కార్ వంటి కార్యక్రమాల ద్వారా, మేము మా వినియోగదారుల విధేయతను వేడుక జరుపుకుంటాము" అని అన్నారు.

విషం చిమ్ముతోంది...!

- ప్రాణాంతకంగా 'చిత్తనూరు ఇథనాల్ కంపెనీ' • కాలుష్యంతోనే ప్రజల జీవనం • తలుపులు మూసుకున్నా గుప్పుమంటున్న వాసన
- మమ్మల్ని ఆదుకోండంటున్న చుట్టుపక్కల ప్రజానీకం • ఫ్యాక్టరీ లోపలికి వెళ్లనీయకుండా గట్టి నిఘా
- చూడటానికి వచ్చిన నిర్మల్ ప్రజలను తరిమిన పోలీసులు • యాజమాన్యానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఉన్నతాధికారుల మద్దతు
- ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ మద్దతు.. ఇప్పుడు షరా మామూలే.. • రాష్ట్రంలో మిగతాచోట్ల ఆందోళనలకు సన్నద్ధం

నవతెలంగాణ - మహబూబ్‌నగర్
ప్రాంతీయప్రతినిధి/విలేకరులు



పండ్ల తోటలు, పామాయిల్‌తో పాటు ఆధునిక వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు వచ్చేలా సాగు చేస్తామంటూ ఇథనాల్ కంపెనీ యాజమాన్యం నమ్మబలికింది. మిల్లులు పెట్టి పంటలను కొనుగోలు చేస్తామని కంపెనీ నిర్వాహకులు హామీ ఇచ్చారు. బడుగు జీవుల నుంచి భూములను కారుచౌకగా తీసుకున్నారు.. కొన్ని రోజులు నీలగిరి తోటలు పెంచారు.. రైతులతో మమేకం అయ్యారు. ఆ తర్వాత గుట్టుచప్పుడు కాకుండా కాలుష్యం, విషపు వాయువు వెదజల్లే ఇథనాల్ కంపెనీని చిత్తనూర్ వద్ద పెట్టారు.. ఇప్పుడు ఆ ప్రాంతం కాలుష్యం, దుర్వాసనతో ప్రాణాంతకంగా మారింది. పరిసర ప్రాంతాలే కాకుండా.. చిత్తనూరు నుంచి వచ్చే మన్నెవాగులో కంపెనీ వ్యర్థాలు కలుస్తున్నాయి. అక్కడి నుంచి రామన్‌పాడు ద్వారా కృష్ణానదిలోకి చేరడం వల్ల ఆ నీరంతా కలుషితం అవుతోంది. దుర్గంధం, కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. దగ్గు, దమ్ము చర్మ వ్యాధులతో ఆస్పత్రిలో చేరుతున్నారు. తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. కంపెనీకి వ్యతిరేకంగా గతంలో చేపట్టినట్టే మళ్లీ ఐక్యంగా ఉద్యమం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. అయితే, ఫ్యాక్టరీ దరిదాపులకు ఎవరినీ రానీయకుండా యాజమాన్యం భారీగా సెక్యూరిటీని ఏర్పాటు చేసుకుంది. నిఘా నేత్రంలో కంపెనీ దగ్గర చీమ చిటుక్కుమన్నా పోలీసులు వస్తున్నారు. వారం రోజుల కిందట కంపెనీని చూడటానికి వచ్చిన నిర్మల్ జిల్లా ప్రజలను అడ్డుకున్నారు.

నారాయణపేట జిల్లా మక్తల్ మండల పరిధిలోని చిత్తనూర్ పరిధిలో జూరాల ఆర్గానిక్ ఇథనాల్ కంపెనీని 2020లో ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పలుచోట్ల ఇథనాల్ ఫ్యాక్టరీల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోనూ ఏర్పాటు చేయనున్నారు.

దీనికి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. చిత్తనూర్‌లో 460 ఎకరాల సాగు భూములను తక్కువ ధరకు కొనుగోలు చేశారు. ఇక్కడ పండ్ల తోటలు, పామాయిల్‌తో పాటు ఆధునిక వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు వచ్చేలా పంటలను సాగు చేస్తామని నమ్మబలికారు. కొన్ని రోజులు నీలగిరి తోటలు పెంచిన తరువాత జూరాల ఆర్గానిక్ పేరుతో కంపెనీ ప్రారంభమైంది. ఇక్కడ 2.50 కేజీల బియ్యం.. 4 లీటర్ల నీటితో ఒక లీటరు ఇథనాల్ లిక్విడ్ తయారు చేస్తారు. 20 శాతం ఇథనాల్‌ను ఒక లీటరు పెట్రోల్ తయారీకి ఉపయోగిస్తారు. రోజుకు 60 లక్షల లీటర్ల నీరు ఉపయోగిస్తారు. 13 వేల టన్నుల వ్యర్థాలు బయటకు వస్తాయి. కంపెనీకి రామన్‌పాడు రిజర్వాయరు నుంచి టీఎంసీ నీటిని తరలిస్తున్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటుతో స్థానికులకు ఉద్యోగావకాశాలు, పండిన పంటకు గిట్టుబాటు ధర, ఇతర అనేక ఉపయోగాలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

ఎలాంటి హానీ ఉండదని, కాలుష్యం ఉండదని చెబుతున్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి అవుతుందని, భూములకు మంచి రేటు ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని యాజమాన్యం అంటోంది. 2025 ఏప్రిల్ నుంచి ఇథనాల్‌ను పెట్రోల్‌కు ఉపయోగించడం వల్ల వాము కాలుష్యం ఉండదని చెబుతోంది.

వాస్తవ పరిస్థితులు వేరు..

అయితే, యాజమాన్యం చెప్పినట్టు అలాంటి పరిస్థితులు లేవు. కంపెనీ నుంచి వచ్చే వ్యర్థాలు చిత్తనూరు గ్రామం గుండాపోయే మన్నెవాగులో కలుస్తున్నాయి. ఈ వాగులో స్నానం చేసిన చిన్నారులకు శరీరం మొత్తం బొబ్బలు వచ్చాయి. కాళ్లు, చేతులు తిమ్మిర్లు వచ్చి ఆస్పత్రులపాలయ్యారు. వ్యర్థాలను ధ్వంసం చేయకుండా వాగులోకి, పంట పొలాల్లోకి వదులుతున్నారు.

కంపెనీ నుంచి వచ్చే కాలుష్యం వల్ల నర్వ, సీసీకుంట, మక్తల్, ఆత్మకూరు, అమరచింత, ధన్వాడ వంటి మండలాల పరిధిలో 110 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చివరికి కంపెనీకి వ్యతిరేకంగా ఏడాదిపాటు ఉద్యమించినా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు కనికరించలేదని గ్రామస్తులు 'నవతెలంగాణ'తో ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతాన్ని 'నవతెలంగాణ' సందర్శించినప్పుడు గతంలో ఉన్న పరిస్థితులే ఇప్పటికీ ఉన్నాయి. ఉద్యమాలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన చెందారు. ఇక్కడ ఫ్యాక్టరీ.. ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో ఉందని, తమ సమస్యను ఏ ఒక్కరూ వినడం లేదంటున్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చినా, ఇప్పుడు తమవైపే చూడటం లేదని వాపోయారు.

ఉద్యమంలోకి ఇతర ప్రాంతాల ప్రజలు

నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ మండలం గుండంపల్లిలో ఇలాంటి కంపెనీని ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి స్థానికులు అభ్యంతరం చెబుతున్నారు. దాంతో అక్కడి నుంచి రెండు బస్సుల్లో చిత్తనూరు జూరాల ఆగ్రో కంపెనీని చూడటానికి వచ్చారు. కంపెనీ ఏర్పాటయితే కలిగే అనర్థాలను చూడటానికి వస్తే పోలీసులు అడ్డుకొని బస్సుల నుంచి దిగకుండా తిరిగి హైదరాబాద్ తరలించారు. ఇదే సమయంలో చిత్తనూరు ఇథనాల్ కంపెనీని నిలిపేయాలని స్థానిక ప్రజలు ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమవుతున్నారు. గద్వాల్ జిల్లా రాజోలి మండలం పెద్ద దన్వాడలో నిర్మించతలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీని నాలుగైదు గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఫ్యాక్టరీ పనులను అడ్డుకున్నారు. తహసీల్దార్, ఎస్ఐలను కలుసుకుని వినతిపత్రం ఇచ్చారు.

తలుపులు మూసుకున్నా దూసుకొస్తోంది

రాత్రి పూట విషపు గాలులతో ఇంట్లో ఉండలేక పోతున్నాం. తలుపులు మూసుకున్నా వాసన దూసుకొస్తోంది. అన్నం, నీళ్లు సైతం విషం అవుతున్నాయి. కంపెనీని తొలగించండి.. మమ్ములను ఇక్కడి నుంచి ఖాళీ అన్నా చేయండి.

ఆశప్ప, ఎక్లాపూర్, మక్తల్ గ్రామం

పోలీసులు యజమానుల్లా వ్యవహరిస్తున్నారు

ప్రజల ప్రాణాలను హరించే ఇథనాల్ కంపెనీకి యజమానులుగా పోలీసులు వ్యవహరి స్తున్నారు. మేము అధికారులను సైతం కలువలేకపోతున్నాం. గాలి ఎక్కడికి వీస్తే.. వాసన అక్కడికి వెళ్తోంది. ఆ వాసనకు ఉండలేకపోతున్నాం.

ఉస్మాన్, ఎక్లాస్‌పూర్ గ్రామం మక్తల్

మా దృష్టికి రాలేదు

నేను తహసీల్దార్‌గా వచ్చి రెండు నెలలైంది. నా దగ్గరకు కంపెనీ కాలుష్యంపై ఎటువంటి ఫిర్యాదూ రాలేదు. ఫిర్యాదులు వస్తే పరిశీలిస్తాను. ప్రజలకు ఎటువంటి హాని జరిగినా చర్యలు తీసుకోవడానికి అభ్యంతరం లేదు.

మక్తల్ తహసీల్దార్ జమీల్

తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రజాస్వామిక "తెలంగాణలో మరోసారి ఎనుకటి కాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయి. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారు. ఇది నియంత త్వ రాజ్యం" అని ఆరోపించారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదనీ, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడుతామని చెప్పారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

హామీల అమలు విషయంలో రాష్ట్ర ప్రజలతో పాటు, దేశ ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. "బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేండ్లలో 1,61,000 పోస్టులను భర్తీ చేసింది. నియామకాలపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తున్నది. స్వంతగా 50వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు డబ్బా కొడుతున్నారు. 50 వేల ఉద్యోగాలు గత ప్రభుత్వంలోనే నోటిఫై చేసి, పరీక్షలు నిర్వహించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసినవే కాదా? ఎన్నికల కోడ్ కారణంగా పెండింగ్‌లో ఉన్న నియామక పత్రాలు ఇచ్చి, అవన్నీ తామే చేసినట్టు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు" అని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీ, ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, 18 ఏండ్లు పైబడిన మహిళలకు ప్రతి నెలా రూ. 2,500 ఫించన్, ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షలతో విద్యా భరోసా కార్డు, ప్రతి పంటకు బోనస్, కల్యాణలక్ష్మి, లబ్ధిదారులకు తులం బంగారం, మహిళా విద్యార్థులకు ఎలక్ట్రిక్ వాహనాల హామీలకు అతీగతీ లేదని విమర్శించారు.

కులగణన పకడ్బందిగా నిర్వహించండి

రాష్ట్రంలో కులగణనలో తప్పులకు ఆస్కారం లేకుండా .రాజ్యాంగంలోని ఆర్టికల్ 242, 343 ప్రకారం పకడ్బందిగా నిర్వహించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు, హైకోర్టు మాజీ న్యాయ మూర్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

రాష్ట్రంలో పర్యటిస్తున్న బీసీ కమిషన్‌ను కొన్ని జిల్లాల్లో కలెక్టర్లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిషోర్‌గౌడ్, కార్పొరేషన్ మాజీ చైర్మెన్లు ఆంజనేయగౌడ్, పల్లె రవికుమార్, రాజీవ్ సాగర్ పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి-'సదర్' ఉత్సవం



జె.నారాయణయాదవ్
9494019270

భిన్న సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం హైదరాబాద్ నగరం. ప్రతియేటా సరిగ్గా దీపావళి సమయానికి జంటనగరాలు మరో విభిన్నమైన ఉత్సవానికి జరుపుకోవడానికి ముస్తాబవుతాయి.అవే సదర్ ఉత్సవాలు. అ సదర్‌ను వృషభోత్సవాలు అని కూడా అంటారు. సదర్ అనే ఉర్దూ పదానికి ఆత్మ విశ్వాసం, లీడర్ అనే అర్థాలు ఉన్నాయి."సదర్"అంటే హైదరాబాదీ వ్యవహారికం ప్రకారం "ప్రధానమైనది" అని అర్థం. యాదవ సామాజిక వర్గం అత్యంత వైభవంగా నిర్వహించే ఈ సదర్ ఉత్సవంలో కుల,మతాలతో సంబంధం లేదు. యాదవ కులాలతో పాటు ,వారి మిత్రులు, బంధువులు కూడా అందరూ పాల్గొని, ఆటా, పాటలతో సరదాగా గడుపుతారు.

ఈ సదర్ ఉత్సవాలు ఐదు వేల సంవత్సరాల క్రితం నాటి సింధు నాగరికతలో భాగంగా ప్రారంభమై దేశ వ్యాప్తంగా విస్తరించినప్పటికీ, తర్వాత కాలంలో కనుమరుగై అక్కడక్కడ స్థానిక ప్రాంతాలకు మాత్రమే పరిమితమయ్యాయి.ఈ ఉత్సవాలు మన రాష్ట్రానికి దేవగిరి యాదవ రాజుల కాలంలో వ్యాప్తి చెందాయి. కాకతీయ రాజుల కన్నా ముందే యాదవులు గొల్లకొండగా పిలిచే ప్రస్తుత గోల్కొండను కేంద్రంగా చేసుకుని జీవించేవారని చరిత్ర. తరువాత కాలంలో గొల్లకొండ ప్రాంతాన్ని (ప్రస్తుతం గోల్కొండ ప్రాంతం) పాలించే గొల్లల రాణి (యాదవుల రాణి) కుతుబ్ షాహీ దండయాత్రలను ఐదు దున్నపోతుల సహాయంతో ఎదుర్కొని పోరాడి వీర మరణం పొందిందని, తర్వాత కాలంలో గొల్లకొండ గోల్కొండగా మారినా రాణి, దున్నపోతుల వీరత్వానికి ప్రతీకగా సదరు ఉత్సవాలు జరుపుతున్నట్లు ఒక నానుడి. యాదవ వీరులు కుతుబ్ షాహిలు, మొగలులు, నిజాంల కాలంలో సైనిక అధికారులుగా, అంగరక్షకులుగా సమర్థవంతంగా పనిచేసినట్టు చెబుతారు. నిజాం వారి సేవలను గుర్తించి గౌలిగూడను (ఒకప్పుడు దీన్ని గొల్లగూడ అనేవారు.అక్కడ పాల ఉత్పత్తులు ఎక్కువగా అమ్మడం వల్ల ఆ పేరొచ్చింది.) ఇనామ్‌గా ఇచ్చారని ఆ తరంవారు చెబుతుంటారు. అక్కడినుంచే ఈ సదర్ ఉత్సవాలు ప్రారంభమయినట్టు తెలుస్తోంది.

దీపావళి పండుగ నాటికి వ్యవసాయ పనుల్లో దున్నలు,గేదెలు,ఎద్దులు,ఆవులతో చేసే పని చివరి దశకు చేరుకుంటుంది.ఆ సమయంలో పశువులు సమృద్ధిగా మేతను తింటూ బలంగా తయారై తమ సంతతిని పునరుత్పత్తి చేసే దశకు చేరుకుంటాయి.మేలు జాతి జంతువులను ఉత్పత్తి చేసే క్రమంలో ఈ పండుగ పుట్టుకొచ్చింది. అప్పట్లో వందలు,వేలాదిగా తరలివచ్చే దున్నలన్నింటిలో మేలు రకమైన జాతిని ఎన్నుకుని ఆ దున్న రాజును, దాని యజమానిని ఘనంగా సత్కరించి,ఆ దున్న రాజును, గేదెలతో క్రాస్ చేయించి మేలు జాతి దూడలను ఉత్పత్తి చేసేవారు. ఈ విధంగానే ఆంధ్ర ప్రాంతంలో కాటమరాజు ఒంగోలు గిత్త అనే బ్రీడును, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో మల్లన్న, బీరప్పలు మేలిమి జాతి దక్కనీ గొర్రెలను వృద్ధిలోకి తీసుకొచ్చారు. ఈ ఒంగోలు గిత్తలు, దక్కనీ గొర్రెలు ప్రపంచంలోనే పేరు ప్రతిష్టలు పొందాయి.

ఆధునిక సదర్ ఉత్సవాలు మాత్రం 1946 నుంచి కీర్తిశేషులు చౌదరి మల్లయ్య యాదవ్, నారాయణగూడ వై.ఎం.సి ప్రాంగణంలో ప్రారంభించినట్లు తెలుస్తోంది.కాలక్రమేణా హైదరాబాద్‌లోని అనేక ఇతర ప్రాంతాలలో విస్తరించినప్పటికీ నారాయణగూడలో సదర్ ఉత్సవం (రెడ్డి మహిళా కళాశాల సమీపంలో)దాని చరిత్ర, ప్రజాధారణ కారణంగా అత్యధిక మందిని ఆకర్షిస్తున్నది.అందుకే దీనిని పెద్ద సదర్ అంటారు. మల్లయ్యయాదవ్ తదనంతరం నాటి నుంచి నేటి వరకు అతని కుటుంబ సభ్యులచే ఏటా ఇక్కడ నిరంతరాయంగా నిర్వహించ బడుతున్నది. ఈ ఉత్సవం ప్రధానంగా నారాయణగూడతో పాటు షేక్‌పేట్-దర్గా,సైదాబాద్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కార్వాన్, బేగంబజార్, ముషీరాబాద్, గోషామహల్, మల్కాజ్‌గిరి లాంటి వివిధ ప్రాంతాల్లో జరుపుతారు. నేడు ఈ ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా శంషాబాద్, షాద్‌నగర్, కొల్లాపూర్, తుఫ్రాన్,నాగార్జున సాగర్, నకిరేకల్, మహబూబ్‌నగర్, జడ్చర్ల, అచ్చంపేట, కల్వకుర్తి, కరీంనగర్, చేవేళ్ల, నల్గొండ, భువనగిరి,యాదగిరి గుట్ట లాంటి నగరాలతో పాటు,మండల కేంద్రాల వరకూ విస్తరించాయి.

ఇది కేవలం తెలంగాణలోనే సదర్ అని పిలుస్తారు. మిగతా రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో పోలా అని, తమిళనాడులో జల్లికట్టు అని, కర్నాటకలో కంబాలని,నేపాల్‌లో మాళ్ని అని హర్యానా, ఆంధ్రప్రదేశ్ మొదలైన ప్రాంతాలలో కూడా వివిధ కాలాల్లో, వివిధ పేర్లతో యాదవులు ఘనంగా జరుపుకుంటారు.యాదవుల ఐక్యతను, జంతువుల పట్ల వారికున్న ప్రేమానురాగాలను, వారి జీవన విధానానికి, రుతువులకు ఉన్న సంబంధాన్ని ఈ సదర్ ఉత్సవాలు సూచిస్తాయి.సాధారణంగా దీపావళి రోజు వ్యాపార వర్గాలు లక్ష్మీ పూజ నిర్వహిస్తారు. కానీ యాదవులకు ఈ సదరు ఉత్సవమే లక్ష్మీ పూజలాంటింది. ఎందుకంటే వారిది ఎక్కువగా పాల వ్యాపారం. గేదెలు, దున్నపోతులు, ఎద్దులు, ఆవులు, గొర్రెలే వారికి సంపద. కాబట్టి అవే వారికి లక్ష్మీ దేవతలు.అందుకనే ప్రత్యేకించి సదరు ఉత్సవం రోజున వాటికి శుభ్రంగా స్నానం చేయించి, పూలదండలతో అందంగా అలంకరించి పండుగలా చేసుకుంటారు.ఉత్తర భారతదేశంలో ఉన్న గోవర్ధన పూజ వలే మన దగ్గర సదర్ ఉత్సవం జరుపుకుంటారు.



ఇది కేవలం తెలంగాణలోనే సదర్ అని పిలుస్తారు. మిగతా రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో పోలా అని, తమిళనాడులో జల్లికట్టు అని, కర్నాటకలో కంబాలని,నేపాల్‌లో మాళ్ని అని హర్యానా, ఆంధ్రప్రదేశ్ మొదలైన ప్రాంతాలలో కూడా వివిధ కాలాల్లో, వివిధ పేర్లతో యాదవులు ఘనంగా జరుపుకుంటారు.యాదవుల ఐక్యతను, జంతువుల పట్ల వారికున్న ప్రేమానురాగాలను, వారి జీవన విధానానికి, రుతువులకు ఉన్న సంబంధాన్ని ఈ సదర్ ఉత్సవాలు సూచిస్తాయి.

ఆవు పేడతో నేలపై అలికి, దానిపై రంగురంగుల ముగ్గులు వేసి,తీపి పదార్థంతో అన్నం వండిన మట్టి కుండపై దీపం వెలిగించి పూజ చేస్తారు.అనంతరం ఉరేగింపుకు తెచ్చిన బలిష్టమైన దున్నను దాని పైనుంచి దాటిస్తారు. దీంతో సదరు ఊరేగింపు ప్రారంభమైనట్లు.కవాతులో యాదవులు తమ అత్యుత్తమ దున్నలను ప్రదర్శించడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటారు.దున్నల శరీరాన్ని నూనెతో రుద్ది, వాటి కొమ్ములకు రంగులు వేయడం, మెడ చుట్టూ దండలు, పాదాలకు చీలమండలు (గజ్జెలు), మెడ లేదా నుదుటిపై గంటలతో, వాటి కొమ్ములపై నెమలీకలతో అలంకరిస్తారు.వివిధ ప్రాంతాల నుంచి డప్పులతో, డ్యాన్సులతో దున్న రాజులు బయలుదేరి తన చురుకుదనాన్ని,బలిష్టతను ప్రదర్శిస్తాయి.వాటిని ప్రధానంగా దాని వెనుక కాళ్లపై నిలబడేలా చేస్తారు. అందులో భాగంగా ఏ దున్నపోతైతే ఎక్కువ ఎత్తుకు తన ముందుకాళ్లను లేపుతుందో ఆ దున్నపోతుకు బహుమతి ప్రదానం చేస్తారు. ఈ మధ్య జరుగుతున్నా సదర్ ఉత్సవాలు రాజకీయ రంగు పులుముకున్నట్లు కనిపిస్తోంది.ఆధిపత్య కులాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం యాదవుల మధ్య చీలికలు తెచ్చి వారి సాంస్కృతిక పండుగలను సైతం రాజకీయ రొచ్చులోకి లాగుతున్నారనే విమర్శ వినిపిస్తోంది. యాదవులంతా ఒక్కటిగా రాజకీయాలకు అతీతంగా జాతి ఔన్నత్యాన్ని ద్విగుణీకృతం చేసే విధంగా సదరు ఉత్సవాలు నిర్వహించుకోవాలి. అన్ని కుల, మతాలను గౌరవిస్తూనే తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలు భవిష్యత్ తరాలకు చాటాలి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ మొత్తం దాదాపు రూ.90 లక్షల కోట్లు ఉంటుంది. ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నవారు 97 కోట్ల మంది ఉంటారు. ఐదేళ్లకోసారి విడతల వారీగా జరిగే ఎన్నికల కోసం దాదాపు రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుంది. ఈ విధంగా లెక్కేస్తే ఒక్క ఓటర్ పై కేవలం రూ.20 మాత్రమే ఖర్చవుతుందని విశ్లేషిస్తున్నారు. రాజకీయ పార్టీలు చేసే ఖర్చు ప్రజలకు పునఃపంపిణీ జరుగుతుందని, దీనివల్ల అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చినా దీన్ని ఖర్చుగా భావించరాదు. కేవలం రూ.5 వేల కోట్లు ఆదా అవుతాయనే కారణంతో జమిలీ ఎన్నికలకు వెళ్లడం సరైన చర్య కాదు.

'జమిలీ'...ప్రయోజనమెవరికీ!?



మేకిరి దామోదర్
9573666650

మన దేశంలో బ్రిటీష్ నియంతృత్వ పాలన విముక్తి కోసం పోరాడి, స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను సాధించుకున్నాం. ఈ దేశంలో అనేక మతాలు, కులాలు, ప్రాంతాలు, నైసర్గికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విభిన్న పరిస్థితులు భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు ఉన్నాయి. ఇలాంటి స్థితిలోనూ భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్పదనం. అందుకే మన దేశాన్ని "ఉపఖండం" అంటారు. ఇన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్య పాలనలో బహుళ పార్టీ విధానంలో ఎనభై ఏండ్లకు చేరుకుంటున్నాం. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా మనగలుగుతున్నాం. డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన కోసం దేశంలోని అన్ని వర్గాల, మతాల, ప్రాంతాల అభిప్రాయాలు సేకరించి "భిన్నత్వంలో ఏకత్వం" సాధించేలా పాలకులకు "రాజ్యాంగాన్ని" అందించారు. రాజ్యాంగం ప్రజల నుంచి వచ్చిందే, అది ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించింది. అణగారిన వర్గాలకు, జాతులకు, ప్రాంతాలకు ప్రత్యేక అవకాశాలు కల్పించింది. కానీ ఇక్కడ జరగాల్సింది.. ప్రభుత్వాలు చేయాల్సిన ప్రధాన కర్తవ్యం రాజ్యాంగబద్ధ పాలన సాగించడమే. రాజ్యాంగ బద్ధంగా పాలన నిర్వహించకుండా రాజ్యాంగాన్ని మార్చాలని, ఇది విదేశీ వలస రాజ్యాంగమంటూ ఏకంగా ఎన్నికల విధానాన్ని మార్చాలని స్వార్థ నియంతృత్వ రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల ఖర్చు పెరిగిపోతుందనే సాకుతో జమిలి ఎన్నికల పేరుతో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' విధానం తేవడానికి కేంద్రం ఏకపక్షంగా నిర్ణయించింది. మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ వేసి, ఆ కమిటీ నివేదిక కేంద్రానికి సమర్పించగా, దాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది.

ఆ తదనంతరం పార్లమెంటులో ఆమోదించుకొని అమలుచేయ పూనుకున్నారు. ఈ జమిలీ ఎన్నికలు మన దేశానికి నష్టమని, లౌకిక విలువలు, రాజ్యాంగ మూలాలకు విఘాతం కలిగిస్తుందని, రాజ్యాంగ బద్ధమే కాదని! అమలులో అసాధ్యమని, రాజకీయ సంక్లిష్ట సంక్షోభాలకు దారితీస్తుందని మేధావులు, విశ్లేషకులు భావిస్తున్నారు. విదేశీ పాలకుల నియంతఅత్వం తట్టుకోలేక స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం పోరాడి ప్రజాస్వామ్య పాలన ఏర్పరుచుకున్నాం. దీన్ని బలహీనపరచడం అప్రజాస్వామికంగా మళ్లీ స్వార్థ రాజకీయాల్లో నియంతృత్వ అధికారం బలం కోసం చేసే బలహీన ప్రయత్నమే!. దీనికి వ్యతిరేకంగా ప్రజలు నిర్బంధంగా కదలాలని, కేంద్ర ప్రభుత్వ పాలనలో గుత్తాధిపత్యం కోసం రాష్ట్రాల, స్థానిక సంస్థల స్వేచ్ఛను హరించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమే అని మేధావులంటున్నారు. అమలులో ఎట్టి పరిస్థితుల్లో మన దేశానికి తోడ్పడదు. కావున ప్రజల విశ్వాసాలను, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పరిరక్షించండి. నిజాయితీ, చిత్తశుద్ధి దండిగా ఉంటే ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల నిర్వహణ విధానంలో మేలైన మార్పులు తెచ్చి, రాజ్యాంగం స్వయం ప్రతిపత్తి కల్పించిన ప్రత్యేక సంస్థల్లో అధికార దుర్వినియోగాన్ని అరికట్టాలి. ఎన్నికలకు ముందు అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని పాలకులను "రీ కాల్" చేసేలా సవరణ తెస్తే బాగుంటుంది. ఈ దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించకుండా.. సాధ్యం కాని "జమిలీ ఎన్నికల"ను ముందు పెట్టి ప్రజా సమస్యల నుండి దృష్టి మళ్లించే ప్రయత్నమే.

మన దేశంలోని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు, స్థానిక సంస్థల్లోని స్థానిక ప్రభుత్వాలలో భిన్నమైన రాజకీయ పరిస్థితులు ఉంటాయి. ప్రభుత్వాల ఏర్పాటుకు అనేక సమీకరణలు ఉంటాయి. ఏదైనా రాష్ట్రంలో రెండున్నర ఏళ్లకే ప్రభుత్వం కూలిపోతే మిగిలిన రెండున్నరేండ్లు అక్కడ ఎన్నికలు నిర్వహించకుండా కేంద్రం పెత్తనం చేస్తుందా? అనే ప్రశ్న మొదలవుతుంది. అలాగే రాజ్యాంగ లౌకిక విలువలకు, మూలాలకు విఘాతం జరగబోతోంది. ఇందులో ప్రధానంగా దేశంలో ఐదేండ్లలో రెండుసార్లు ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించారు. అయితే దీనికోసం 15వ రాజ్యాంగ సవరణను కమిటీ ప్రతిపాదించింది. రాజ్యాంగ మార్పుకు లోక్‌సభలో రెండింట మూడొంతుల మెజార్టీ (362 మంది సభ్యులు) ఉండాలి. కానీ ఇప్పుడున్న కేంద్ర సర్కారుకు ఆ మెజార్టీ లేదు. దేశంలోని రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ 50 శాతం మద్దతు అవసరమన్నారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ మొత్తం దాదాపు రూ.90 లక్షల కోట్లు ఉంటుంది. ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నవారు 97 కోట్ల మంది ఉంటారు. ఐదేళ్లకోసారి విడతల వారీగా జరిగే ఎన్నికల కోసం దాదాపు రూ.10 వేల కోట్లు ఖర్చు అవుతుంది. ఈ విధంగా లెక్కేస్తే ఒక్క ఓటర్ పై కేవలం రూ.20 మాత్రమే ఖర్చవుతుందని విశ్లేషిస్తున్నారు. రాజకీయ పార్టీలు చేసే ఖర్చు ప్రజలకు పున:పంపిణీ జరుగుతుందని, దీనివల్ల అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చినా దీన్ని ఖర్చుగా భావించరాదు. కేవలం రూ.5 వేల కోట్లు ఆదా అవుతాయనే కారణంతో జమిలీ ఎన్నికలకు వెళ్లడం సరైన చర్య కాదు. ఎన్నికల సంఘం విధించే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎమ్ సీ సీ) వల్ల ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. కేవలం కొత్త పథకాల ప్రకటనలు, అమలుకు మాత్రమే వర్తిస్తుంది. రాజకీయ పార్టీలు తమకు అను కూలంగా ఎన్నికల ప్రక్రియను మార్చుకునేందుకు "ఒక దేశం-ఒకే ఎన్నిక" నినాదం ముందుకు తెస్తుందని విశ్లేషకుల అంచనా. ఐదేండ్ల లోపు రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు కూలిపోతే, ప్రత్యేక పరిస్థితిలో ఖాళీ ఏర్పడితే ఏం చేస్తారనే ప్రశ్న ఉత్పన్నమౌతుంది. గవర్నర్లు, స్పెషలాఫీసర్ల పాలనను దేశ ప్రజలు అంగీకరిస్తారా?

ఒక దేశం -ఒకే ఎన్నికలో పలు రాష్ట్రాల్లో ఏ రాజకీయ పార్టీకి మెజార్టీ రాకుంటే ప్రభుత్వాలను ఎలా ఏర్పాటు చేయాలనే పరిష్కారం లేదు. ఇప్పుడున్న విధానంలో కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ఏం చేయాలో రాజ్యాంగంలో స్పష్టంగా రాసి ఉంది. దాన్ని అమలు చేస్తే చాలు. "జమిలీ ఎన్నికల నిర్వహణ" అంతిమంగా నియంతృత్వానికి దారి తీస్తుందనటంలో సందేహం లేదు. ఇది ఈ దేశ ప్రజలకు, దేశ స్వేచ్ఛ, సమన్వయ, సమాఖ్య స్ఫూర్తికి ఏ విధంగా తోడ్పడదు అని తెలుస్తున్నది. కేంద్ర ప్రభుత్వం భేషజాలు వీడి ఎలాంటి చర్చలు జరపకుండా నియంతృత్వ ధోరణితో అమలు చేయడం శ్రేయస్కరం కాదు. నిపుణుల, విశ్లేషకుల, మేధావుల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా.. గతంలోనే ఆగమేఘాల మీద వ్యవసాయ చట్టాలను తెచ్చి, ఆ తర్వాత ప్రజా పోరాటాలకు తట్టుకోలేక "చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు" ఆ చట్టాలను వెనక్కి తీసుకున్న గుణపాఠంతోనైనా వీటిని పున: పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..